WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 23 జులై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 205
పేజీలు: 08 | వెల: రూ.2:00



## భర్త ఆదాయానికి మించి భరణం కోరడమా?

**మహిళ భరణం పిటిషన్‌పై సీజేఐ అభ్యంతరం**
**విడాకుల కేసులో ఆసక్తికర పరిణామం**

న్యూఢిల్లీ,జులై 22(సాక్ష్యం): సుప్రీంకోర్టులో ఓ విడాకుల కేసులో భరణం చెల్లించే విషయంలో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. విడాకుల నేపథ్యంలో భర్త నుంచి భరణాన్ని మహిళ కోరడంతో.. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భర్త నుంచి

మిగతా 2 లో..



## ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు

**200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ**

హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు- జారీ చేశారు.

మిగతా 2 లో..

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు?



## రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి

- బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్
- ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ
- అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా
- పూర్తికాలం పదవిలో కొనసాగుతానని వెల్లడి
- అంతలోనే రాజీనామా చేయడంపై అనుమానాలు
- లోతైన కారణాలు ఉంటాయని జైరామ్ రమేశ్ అనుమానం

### ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,జూలై22(సాక్ష్యం): ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి

మిగతా 2 లో..

న్యూఢిల్లీ,జూలై22(సాక్ష్యం): రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని

మిగతా 2 లో..

**ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్టానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు.**



## రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి చైర్మన్ హరివంశ్ భేటీ

**మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల**

న్యూఢిల్లీ,జులై 22(సాక్ష్యం): రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా

మిగతా 2 లో..

# నోటీసులకు జడిసేది లేదు

- బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు
- ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద

మిగతా 3 లో..

## తెలంగాణ గరిమను చాటిన మహానుభావుడు దాశరథి

హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): నా తెలంగాణ కోటి రతనాల వీణ' ... అంటూ తెలంగాణ గరిమను, తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిన గొప్ప తెలంగాణ కవి, దాశరథి

మిగతా 3 లో..



## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

**ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు**



న్యూఢిల్లీ,జులై 22(సాక్ష్యం): ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా


మిగతా 3 లో..



# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

## ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా కలెక్టర్లు కృషిచేయాలి

- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం
- చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి
- సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు

మిగతా 2 లో..

## ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి

- మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి
- బీఆర్‌ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్



హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్‌ఎస్ తరఫున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు.ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి

మిగతా 3 లో..



## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

## బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరి

- అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది
- బీసీల కోసం అవసరమైతే ఎంపీలు రాజీనామా చేయాలి
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జులై 22(సాక్ష్యం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు

మిగతా 3 లో..



## సంపాదకీయం

### శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖఢ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది.

ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్య మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

### ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
# పేదలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిశోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు?

మొదటిపేజీ తరువాయి..

ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖఢ్ మంగళవారం మధ్యాహ్ననికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖఢ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖఢ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖఢ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖఢ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో దేశ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి రాజీనామా చేయడంతో ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. పది రోజుల క్రితమే ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధన్‌ఖర్ ప్రస్తుతం పూర్తికాలం ఉప రాష్ట్రపతి పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. జులై 10న జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. 'నేను ఆగస్టు 2027లో సరైన సమయంలో దైవ నిర్ణయానికి లోబడి పదవీ విరమణ చేస్తాను' అని స్పష్టం చేశారు. ఆయన 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే, పది రోజుల క్రితం పూర్తి కాలం ఈ పదవిలో కొనసాగుతానని చెప్పిన ఆయన.. ఇప్పుడు అనూహ్యంగా రాజీనామా చేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు- గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు.ది.రైతు బిడ్డగా పేరుగాంచిన ధన్‌ఖఢ్ రైతు సమస్యల విషయంలో మోదీ ప్రభుత్వ తీరును పలుసార్లు తప్పుపట్టారు. అంతర్జాతీయంగా భారత్ వెలిగిపోతుంటే మరి దేశంలో రైతులు ఎందుకు సంక్షోభంలో ఉన్నారని ఆయన ఓ సందర్భంలో కేంద్రాన్ని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని కూడా మోదీ సర్కారును ఆయన బహిరంగంగానే నిలదీశారు. సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన ధన్‌ఖఢ్ 1951 మే 18న రాజస్థాన్‌లోని ఝుంజ్‌ఝునూ జిల్లాలోని కిఠానా గ్రామంలో జన్మించారు. గతంలో కాంగ్రెస్, జనతాదళ్‌లో ఉన్న ధన్‌ఖఢ్ 2003లో బీజేపీలో చేరారు. ఉపరాష్ట్రపతిగా ఆయన ప్రతిపక్ష పార్టీలతో తీవ్రంగా విభేదించారు. 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పనిచేసిన ధన్‌ఖఢ్ మమతా బెనర్జీ ప్రభుత్వంతో పూర్తి స్థాయిలో ఘర్షణ వాతావరణాన్ని ఎదుర్కొన్నారు. తరచూ ప్రభుత్వంతో విభేదాలతో వార్తల్లో నిలిచారు. ధన్‌ఖఢ్ వైఖరిని మమతాబెనర్జీ తీవ్రంగా ఆక్షేపించారు.

### ఆదివాసీ గూడాల్లో ఆనందం

#### తమ పోరాటం ఫలించందని సంబరం

ఆదిలాబాద్,జూలై22(సాక్ష్యం): ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరిజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు.

జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చివరకు జివోను రద్దు చేసేలా చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను -టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

### భర్త ఆదాయానికి మించి భరణం కోరడమా?

మొదటిపేజీ తరువాయి..

విడాకులు తీసుకునే క్రమంలో తనకు ముంబైలో ఇల్లు, రూ. 12 కోట్ల నగదుతోపాటు బీఎండబ్ల్యూ కారు భరణంగా ఇప్పించాలంటూ తన పిటిషన్‌లో ఆమె కోరింది. ఈ పిటిషన్ సీజేఐ బీఆర్ గవాయి ముందుకు వచ్చింది. దీనిని ఆయన పరిశీలించి.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమెతో సీజేఐ బీఆర్ గవాయి మాట్లాడుతూ.. మీరు బాగా చదువుకున్నారు. ఎంబీఏ కూడా చేశారు. ఐటీ- ఉద్యోగం సైతం చేస్తున్నారని.. మీరు బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో మీకు మంచి డిమాండ్ ఉందన్నారు. మీరు అక్కడ ఎందుకు ఉద్యోగం చేయకూడదంటూ ఆమెను సూటిగా ప్రశ్నించారు. మీరు కోరుతున్న ఇల్లు కల్పతరువులో ఉందన్నారు. అది కూడా బిల్డర్ చేతిలో ఉందని గుర్తు చేశారు. అదీకాక మీ వివాహమై కేవలం 18 నెలలు మాత్రమే అయిందన్నారు. ఆ క్రమంలో మీరు నెలకు కోటి రూపాయిల నగదు అడుగుతున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలపై ఆ మహిళ స్పందిస్తూ.. విడాకులు కోరుతున్న తన భర్త బాగా ధనవంతుడని చెప్పింది. తనకు స్కిజోఫ్రెనియా ఉందని.. అందుకే విడాకులు ఇస్తున్నట్లు అతడు స్పష్టం చేశారన్నారు. అయితే తనకు స్కిజోఫ్రెనియా ఉన్నట్లు- కనిపిస్తుందా? అంటూ సీజేఐను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించింది. ఇంతలో భర్త తరఫు న్యాయవాది మాధవి దివాన్ జోక్యం చేసుకున్నారు. ఆమె ఉద్యోగం చేస్తుందన్నారు. ఇలా ప్రతి దానిని డిమాండ్ చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఆ క్రమంలో సీజేఐ బీఆర్ గవాయి స్పందిస్తూ.. విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసిన నీ భర్త ఆస్తి.. అతడి తండ్రిదని స్పష్టం చేశారు. ఇక ఆ యువతి అందుకు సమాధానమిస్తూ.. తన భర్త బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూనే మరోవైపు రెండు వ్యాపారాలు చేస్తున్నారని చెప్పారు. తనకు కుమారుడు ఉన్నాడని.. అతడిని తనకు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. కానీ తనకు స్కిజ్రోఫ్రెనియా ఉందన్నాడని తెలిపారు. అందుకే తన నుంచి విడాకులకు అతడు దరఖాస్తు చేశాడని వివరించారు. ఆ క్రమంలో తన కుమారుడిని తనకు ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఉద్యోగం సైతం చేశానని తెలిపారు. అయితే ఆ ఉద్యోగానికి తన భర్త బలవంతంగా రాజీనామా చేయించారని సీజేఐకి ఈ సందర్భంగా వివరించింది. మరోవైపు ఆమె భర్త పన్ను రిటర్న్‌లను కోర్టు పరిశీలించి.. అతడి ఆదాయం తక్కువగా ఉందని గుర్తించింది. ఆ క్రమంలో ఫ్లాట్ తీసుకుని మంచి ఉద్యోగాన్ని వెతుక్కోండంటూ ఆమెకు సూచించారు. అలా కాకుంటే.. రూ. 4 కోట్లు- భరణం తీసుకుని.. పుణె, హైదరాబాద్, బెంగళూరులో మంచి ఐటీ- ఉద్యోగాన్ని సంపాదించాలన్నారు. మీరు బాగా చదువుకుని కూడా.. బతుకు తెరువు కోసం ఇలా అడగడం భావ్యం కాదని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ కేసులో తీర్పును ఆయన రిజర్వు చేశారు.

### ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు

మొదటిపేజీ తరువాయి..

రేపటితో అంటే.. జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది. దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు- వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు- అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు- అయింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరిన జస్ట్ 48 గంటల్లోనే అంటే.. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

### రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి చైర్మన్ హరివంశ్ భేటీ

మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ చైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో చైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు.

## EAPCET లో పది వేలు లోపు రాంక్ సాధించిన వారికి JPNCE కళాశాల ప్రోత్సాహము

విద్యార్థుల అభివృద్ధికి JPNCE కళాశాల చైర్మన్ శ్రీ KS రవికుమార్ చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని



మహబూబ్ నగర్ MLA శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.EAPCET ఎంట్రన్స్ ఇంజనీరింగ్ విభాగంలో 10,000 లోపు ర్యాంక్ సాధించి జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ సీటు పొందిన ఇద్దరు విద్యార్థులు మహమ్మద్ సాకిబు,(8279 ర్యాంక్), హుస్నా ఫాతీన్( 9192 ర్యాంక్) లకు మహబూబ్ నగర్ MLA శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరియు JPNCE కళాశాల చైర్మన్ శ్రీ KS రవికుమార్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి సుమారు 54,000 రూపాయల విలువ గల ల్యాప్ టాప్ లను జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల తరపున ఉచితంగా అందచేశారు. దానితో పాటు నెక్స్ట్ వేవ్ శిక్షణ సంస్థ ద్వారా శిక్షణకు సంబంధించి ట్రైనింగ్ పొందుటకు ఒక్కొక్కరికి 40,000 రూపాయల చెక్కును వారికి అందచేశారు. అలాగే రెండవవిడత కౌన్సిలింగ్ ద్వారా 10,000 ర్యాంక్ లోపు జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో సీటు పొందిన వారికి కూడా ఉచితంగా ల్యాప్ టాప్ మరియు నెక్స్ట్ వేవ్ శిక్షణ సంస్థకు సంబంధించిన ట్రైనింగ్ శిక్షణ పొందుటకు తమ కళాశాల తరపున వారికి శిక్షణ రుసుము చెల్లిస్తామని కళాశాల చైర్మన్ శ్రీ KS రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా P Krishnamurthy, కళాశాల పరీక్షల నిర్వహణ అధికారి శ్రీ కోటల సందీప్ కుమార్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగదిపతి డా. గురు రాఘవేంద్ర రెడ్డి, ఎలక్ట్రికల్ విభాగాధిపతి వెంకటేష్, అధ్యాపకులు సయ్యద్ ముస్తాక్ అలీ పాల్గొన్నారు

## ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి

మొదటిపేజీ తరువాయి..

ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ గరిమను చాటిన మహానుభావుడు దాశరథి

మొదటిపేజీ తరువాయి..

కృష్ణమాచార్య అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. దాశరథి శత జయంతి సందర్భంగా వారి కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. కవిగా, రచయితగా, తెలంగాణ అస్మితను, తన ప్రాంత ప్రజల కష్టాలను, ప్రపంచానికి వినిపించిన తెలంగాణ గర్వించదగ్గ భూమి పుత్రుడు దాశరథి అని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య అని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కవిగా, రచయితగా.. తన రచనలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి సందర్భంగా నివాళు లర్పించారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు. రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్పకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంలో సమరం లాంటి సంకలనాలు, అద్భుత కావ్యాలు రచించారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం. అంతటి మహాకవిని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సముచితంగా గౌరవించింది. వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు-చేసి.. జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఆ మహనీయుడి రచనలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

## బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరి

మొదటిపేజీ తరువాయి..



అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహానీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తించామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.



## నోటీసులకు జడిసేది లేదు

మొదటిపేజీ తరువాయి..

పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు.


### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్ ఆఫీస్: 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్, స్ట్రీట్ నం.1, తార్నాక, హైదరాబాద్, మొబైల్ నం. 7625079156 మరియు ల్యాండ్‌లైన్ నం. 040-27005553 CIN:L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన [రూల్ 8 (1)][స్థిరాస్తి కోసం]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీతలు **మొహమ్మద్ ఆరిఫుద్దీన్** తండ్రి **శ్రీ మొహమ్మద్ షాబుద్దీన్** (దరఖాస్తుదారు), **శ్రీమతి జీనాథ్ తబస్సుమ్** భర్త **మొహమ్మద్ ఆరిఫుద్దీన్** (సహ దరఖాస్తుదారు) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని రూ.65,76,494/- **(రూపాయలు అరవై ఐదు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** ఒప్పంద రేట్ల వద్ద మరింత వడ్డీతో, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు 09-05-2025 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **జూలై 21, 2025**న చట్టంలోని సెక్షన్ 13(4)తో పాటు (సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002) నిబంధన 8 కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి దిగువ సంతకందారు ముందుకు సాగుతున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడం జరుగుతుంది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు రావాల్సిన రూ.65,76,494/- (రూపాయలు అరవై ఐదు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరణ**

**తనఖా పెట్టిన ఆస్తి షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, సంగారెడ్డి పట్టణం మరియు మండలం కల్వకుంటలోని సర్వే నెం. 387/AA& 388/AAలో ప్లాట్ నెం. 18లో ఉన్న నివాస గృహం మొత్తం 165 చదరపు గజాలు మరియు ప్లాట్ నెం. 21/భాగం వైశాల్యం 15 చదరపు గజాలు, మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 19 & 20, దక్షిణం: 32-0 అడుగుల వైశాల్యం గల రోడ్డు, తూర్పు: 20-0 అడుగుల వైశాల్యం గల రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం. 21/భాగం.

తేది: 22-07-2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

### సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చార్మినార్ బ్రాంచ్, # 21-2-75/1 TO 5, రఘునాథ్ కాంప్లెక్స్, గుల్జార్ హౌజ్, హైదరాబాద్-500002

తేది: 21.07.2025

**అనుబంధం -IV [నియమం 8(I)]**

**స్వాధీన నోటీసు- (స్థిరాస్తికోసం)**

**TO, రుణగ్రహీతల పేరు & పూర్తి చిరునామా: (రుణగ్రహీత) శ్రీమతి పరమేశ్వరి బి** ఇంటి నం. 1-6-282, ఆర్.బి.నగర్, భోంగిరి యాదాద్రిభోంగీర్ జిల్లా, తెలంగాణ-508116

**గ్యారంటర్ల పేరు & పూర్తి చిరునామా: (సహ-రుణగ్రహీత) శ్రీ సుల్తాన్ శ్రీనివాసులు** ఇంటి నం. 1-6- 282, ఆర్.బి.నగర్, భోంగిరి యాదాద్రిభోంగీర్ జిల్లా, తెలంగాణ-508116

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54, ఆఫ్ 2002) కింద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 9తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీత **శ్రీమతి పరమేశ్వరి బి & సహ రుణగ్రహీత శ్రీ సుల్తాన్ శ్రీనివాసులు** నోటీసులో పేర్కొన్న **రూ. 62,53,724.57/- (రూపాయలు అరవై రెండు లక్షల యాభై మూడు వేల ఏడు వందల ఇరవై నాలుగు** మరియు **యాభై ఏడు పైసలు మాత్రమే)** మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **05.05.2025 తేదీన** డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని **జూలై 21, 2025 వ తేదీన** స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క **రూ. 62,53,724.57/-** మొత్తానికి వడ్డీ, ఖర్చులు, ఖర్చులు మరియు ఛార్జీలతో కూడిన ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**శ్రీమతి పరమేశ్వరి బి** పేరు మీద తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రామం మరియు మండలం,నక్షత్ర టౌన్‌షిప్, మంచినీలా బావి తోట, సిద్ధాంతి, సర్వే నంబర్ 691,692,693, & 694లో 150 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్లు కలిగిన 1709 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా, ప్లాట్ నంబర్ 46 యొక్క ఆస్తి (విల్లా నంబర్ 46) యావత్తు. ఉత్తరం: ప్లాట్ నంబర్ 45, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: ప్లాట్ నంబర్ 34, పశ్చిమం: 33' వెడల్పు గల రోడ్డు.

ప్రదేశం: చార్మినార్

తేది: 21/07/2025

అధీకృత అధికారి

### KLM AXIVA FINVEST LTD

కార్పొరేట్ కార్యాలయము: కెఎల్ఎం గ్రాండ్ ఎస్టేట్, ఎడపల్లి బైపాస్ రోడ్, ఎడపల్లి, ఎర్నకులం-682024, ఫోన్: 7558865300

**వేలము ప్రకటన**

కెఎల్ఎం యాక్సివ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్ వారు తనఖాపెట్టిన ఐటమ్స్‌ను క్రింద తెలిపిన బ్రాంచ్‌లలో తేది: 31.07.2025న సరియైన పద్ధతిలో బిడ్డు ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు. కావున ఆసక్తి గల ఖాతాదారులు మొత్తం చెల్లించి లేదా వేలము సమయములోగా సంబంధిత బ్రాంచ్‌ల వద్ద వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవచ్చును. అయినప్పటికీ ఏదైన కారణముతో సదరు వేలము విఫలమైనచో ఆపరేటర్లు వేలము వాయిదా వేయుటకు పూర్తి హక్కులు కలిగి మరియు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా అదే ప్రదేశములో తిరిగి వేలము వేయబడును. కెఎల్ఎం గ్రాండ్ ఎస్టేట్, ఎడపల్లి బైపాస్ రోడ్డు, ఎడపల్లి, ఎర్నాకులం-682024.

హైదరాబాద్: 2వ వేలం తేది & సమయం: 09.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 9-1-43/53/3, మొదటి అంతస్తు, మసూద్ కాంప్లెక్స్, శ్రీ త్రివేణి టెక్నో గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా, ప్రశాంత్ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్ పిన్: 500008.

అంగర్ హౌస్ 202304310100094 202404310100375 202404310100547 వెస్ట్ మారేడ్‌పల్లి 202303660100432 202303660100477 202303660100501 202303660100511 202303660100540 202403660100025 202403660100026 202403660100034 202403660100035 202403660100036 202403660100037 202403660100192 202403660100204 202403660100205 202403660100439 202403660100482 202403660100504.

మేడ్చల్ మల్కాజ్‌గిరి: 2వ వేలం తేది & సమయం: 14.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 2-1-33, మొదటి అంతస్తు, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, సరస్వతి కాలనీ, రింగ్ రోడ్, ఉప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి 500039

గాయత్రి నగర్ 202303520100222 202303520100227 202303520100277 202303520100453 202303520100491 202303520100549 202303520100550 202303520100551 202303520100552 202303520100565 202303520100569 202303520100588 202303520100600 202303520100603 202303520100737 202403520100085 202403520100117 202403520100119 202403520100134 202403520100135 202403520100274 202403520100310 202403520100315 202403520100316 202403520100322 202403520100367 202403520100379 202403520100398 202403520100405 202403520100519 202403520100547 కుషాయిగూడ 202404250100031 202404250100658 202404250100739 202404250100766.

రంగారెడ్డి: 2వ వేలం తేది & సమయం: 13.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 8-18, మొదటి అంతస్తు, అశోక కాంప్లెక్స్, ఇండియన్ బ్యాంక్ పైన, మైత్రిపురం, గాయత్రి నగర్ క్రాస్ రోడ్, వైశాలినగర్ పిఓ, రంగారెడ్డి-500079.

అబ్దుల్లాపూర్‌మెట్ 202405780101148 బాలాపూర్ 202403510100488 202403510101056 202403510101431 202403510101458 చంపాపేట్ 202303250100041 202303250100243 202303250100279 20240325010049020240325010066 1 202403250100685 ఈస్ట్-ఆనంద్ బాగ్-మల్కాజ్‌గిరి 202406340100453 202406340100523 హయత్‌నగర్ 202404350100261 హైదరాబాద్ ఎల్ బి నగర్ 202001810100032 202001810100042 202001810100153 202001810100198 202001810100199 202001810100312 202001810100335 202301810100010 202301810100229 202301810100230 202301810100297 202301810100456 202401810100363 202401810100445 ఇబ్రహీంపట్నం 202403500101092 కర్మన్‌ఘాట్ 202303640100415 202403640100405 202403640100436 202403640100452 202403640100464 202403640100502 కాటేదాన్ 202304460101632 202404460100799 202404460101257202404460101658 202404460101723 202404460101818 202404460101866 202404460101877 202404460101921 202404460101943 202404460101957 202404460102054 202404460102076 202404460102101 202404460102106 202404460102129 202404460102145 202404460102186 202404460102205 202404460102206 MALL 202404030101026 202404030101046 202404030101114 202404030101294 202404030101396 202404030101451 202404030101467 202404030101468 202404030101538 202404030101561 ఎన్‌జిఓ కాలనీ-వనస్థలీపురం 202403340100868 202403340100876 202403340100944 202403340100951 202403340101028 202403340101050 202403340101060 రాంనగర్ 202406120100401 202406120100404 202406120100406 202406120100413 షాద్‌నగర్ 202405590100267 202405590100316 202405590100427 202405590100461 202405590100464 202405590100465 202405590100471 202405590100479 202405590100482 202405590100483 202405590100507 శంషాబాద్ 202403430100793 202403430100812 202403430100896 202403430100928 వనస్థలీపురం సుష్మ థియేటర్ 202403530100476 202403530100739 202403530100837 202403530100882 202403530100919 202403530100920.

యాదాద్రి భువనగిరి: 2వ వేలం తేది & సమయం: 11.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 3-206, మొదటి అంతస్తు, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి 508252

చౌటుప్పల్ 202403890100701 202403890100724 పోచంపల్లి 202403880100705 202403880100856 202403880100984 202403880100986 202403880100987 202403880100995 202403880101007 202403880101020 202403880101063 202403880101078 202403880101084 202403880101103 202403880101111 202403880101118 202403880101147 202403880101153 202403880101192 202403880101208 202403880101221 వలిగొండ వలిగొండ 202406050100133 202406050100861 202406050100918 202406050100982 202406050100992 202406050101025 202406050101034 202406050101068 202406050101070 202406050101075 202406050101140 202406050101147 202406050101277 202406050101404 202406050101435 202406050101495.

హైదరాబాద్: 2వ వేలం తేది & సమయం: 09.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 9-1-43/53/3, మొదటి అంతస్తు, మసూద్ కాంప్లెక్స్, శ్రీ త్రివేణి టెక్నో గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా, ప్రశాంత్ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్ పిన్: 500008

లాలాపేట్-సికింద్రాబాద్ 202306260100072 202406260100489 మౌలాలి హెచ్‌బి కాలనీ 202305950100009 202405950100051 202405950100069 202405950100087 202405950100288 202405950100352 202405950100420 202405950100443 202405950100465.

కరీంనగర్: 2వ వేలం తేది & సమయం: 07.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 12-370, మొదటి అంతస్తు, చిరుత కాంప్లెక్స్, వరంగల్ మెయిన్ రోడ్, హుజూరాబాద్, కరీంనగర్, తెలంగాణ పిన్-505468

హుస్నాబాద్ 202406450100433 202406450100468 202406450100527 202406450100537 హుజురాబాద్ 202406080101135 202406080101174 202406080101240 202406080101465 202406080101509 202406080101548 202406080101558 202406080101586 202406080101588 202406080101589 202406080101600 202406080101636 202406080101638 202406080101642 202406080101712 202406080101716 202406080101724 202406080101727 202406080101745 202406080101774 202406080101780 202406080101795 202406080101796 202406080101807 202406080101828 202406080101832 202406080101900 202406080101916 జమ్మికుంట 202406350100432 202406350100756 202406350100804 202406350100805 202406350100861 202406350100865 202406350100880 202406350100899 202406350100900 202406350100905 202406350100909 202406350100910 202406350100911 202406350100917 202406350100949 202406350100964 202406350100975 202406350101033 కోతి రాంపూర్ 202406040100399 202406040100515 202406040100518 202406040100602 202406040100614 202406040100615 202406040100616 202406040100671.

మేడ్చల్ మల్కాజ్‌గిరి: 2వ వేలం తేది & సమయం: 14.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 2-1-33, మొదటి అంతస్తు, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, సరస్వతి కాలనీ, రింగ్ రోడ్, ఉప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి -500039

బోడుప్పల్ 202403610100502 202403610100505 202403610100515 202403610100520 202403610100604 202403610100622 హైదరాబాద్ ఉప్పల్ 202001800100122 202001800100124 202001800100125 202001800100126 202001800100127 202001800100128 202001800100130 202001800100132 202001800100137 202401800100324 202401800100327 202401800100439 202401800100506 రాంపూర్ 202403560100436 202403560100462 202403560100463 202403560100476.

ములుగు: 2వ వేలం తేది & సమయం: 06.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 7-123, మొదటి అంతస్తు, ఏటూర్‌నగరం, మెయిన్ రోడ్, బస్ స్టాండ్ ఎదురుగా, ములుగు, తెలంగాణ పిన్-506343

ములుగు 202406020100447 202406020100780 202406020100883 202406020100886 202406020100965 202406020100980 202406020100993 202406020101030 202406020101072 202406020101082 202406020101111 202406020101130 202406020101144 202406020101173 202406020101181.

రంగారెడ్డి: 2వ వేలం తేది & సమయం: 13.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: డోర్ నెం. 8-18, మొదటి అంతస్తు, అశోక కాంప్లెక్స్, ఇండియన్ బ్యాంక్ పైన, మైత్రిపురం కాలనీ, గాయత్రినగర్ క్రాస్ రోడ్, వైశాలి నగర్ పిఓ, రంగారెడ్డి-500079.

దిల్‌సుఖ్‌నగర్ 202304380100497 202304380100500 202304380100502 202304380100503 202404380100578 202404380100579 202404380100655 202404380100722 202404380100810 202404380100811 202404380100812 202404380100813 202404380100846 202404380100847 202404380100854 202404380100910 202404380100939 202404380100973 202404380100989 202404380100991 202404380101044 202404380101045 202404380101049 నాగోల్ 202403460100218 202403460100256 202403460100269 202403460100309 202403460100355 202403460100367 202403460100488 202403460100620 202403460100679 202403460100721 సీతాఫల్‌మండి 202306310100080 202306310100084 202406310100441 202406310100468 202406310100481.

వరంగల్: 2వ వేలం తేది & సమయం: 08.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: ఇం.నెం. 2-10-871/ఏ, మొదటి అంతస్తు, ఫారెస్ట్ ఆఫీస్ సుబేదారి ఎదురుగా, హన్మకొండ, తెలంగాణ పిన్-506001

కాశిబుగ్గ 202405720100282 202405720101093 నర్సంపేట 202405930100798 202405930100831 202405930101144 202405930101155 202405930101258 202405930101269 202405930101277 202405930101282 202405930101295 202405930101297 202405930101303 202405930101311 202405930101312 202405930101319 202405930101345 202405930101348 202405930101349 202405930101353 202405930101356 202405930101357 202405930101364 202405930101395 202405930101396 202405930101399 202405930101418 202405930101435 202405930101445 202405930101461 202405930101472 202405930101485 202405930101490 202405930101493 202405930101505 202405930101508 202405930101526 202405930101545 202405930101560 202405930101566 202405930101569 202405930101570 202405930101571 202405930101582 202405930101583 202405930101584 202505930100001 ఎన్ఐటి సుబేదారి 202405640100976 202405640101005 202406190101226 202406190101306 202406190101324 202406190101353 202406190101409 202406190101410 202406190101435 202406190101456 202406190101463 202406190101473 202406190101493 202406190101496 202406190101538 202406190101574 వరంగల్ పోస్ట్ ఆఫీస్ 202405490100817 202405490101077 202405490101231 202405490101249 202405490101264 202405490101287 202405490101292 202405490101302 202405490101347 202405490101349 202405490101366 202405490101416 202405490101419 202405490101420 202405490101436 202405490101440 202405490101466 202405490101476.

యాదాద్రి భువనగిరి: 2వ వేలం తేది & సమయం: 11.08.2025న ఉ. 10.00 గం॥లకు. వేలం ప్రదేశము: ఇం.నెం. 3-206, మొదటి అంతస్తు, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి 50825

భువనగిరి 202405340100911 202405340101030 202405340101094 202405340101189 202405340101198 202405340101425 202405340101428 202405340101431 202405340101450 202405340101487 202405340101491 202405340101498 202405340101499 202405340101501 202405340101509 202405340101510 202405340101512 202405340101525 202405340101526 202405340101533 202405340101538 202405340101569 202405340101574 202405340101578 202405340101579 202405340101589 202405340101599 202405340101615 202405340101646 202405340101697 202405340101708 202405340101709 202405340101712 202405340101733 202405340101735 202405340101740 202405340101798.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం, పండ్లు పంపిణీ

కోదాడ జులై 22 (సాక్ష్యం )
వాసవి క్లబ్, కోదాడ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఖమ్మం వాసి, నూనె విశ్వనాథం వర్ధంతి సందర్భంగా,వారి అల్లుళ్లు, కుమార్తెలు గరిడేపల్లి హనుమంతరావు,జ్యోతి,రంగా ప్రకాశరావు,మాధవి దంపతుల




సహకారంతో కోదాడ లోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రం నందు ఉదయం అల్పాహారం,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాతలను వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అభినందించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్,ఐపిసి వంగవేటి లోకేశ్వరరావు,ఆర్ సి బెలిదే భరత్,జడ్ సి వంగవీటి నాగరాజు,డీపీవో ఇమ్మడి సతీష్ బాబు ,వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు, చిత్తలూరి భాస్కర్,వాసవి క్లబ్ గౌరవ సలహాదారు గరిడేపల్లి లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## శాలివాహన తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలి

### శ్రీ భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

చిట్యాల జూలై 22(సాక్ష్యం):
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీఖున కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో నిర్వహించే "కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల జాతర" కార్యక్రమం విజయవంతం చేయాలని మంగళవారం చిట్యాల శ్రీ



భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బోనాల జాతర ఉత్సవ కమిటీ నియోజకవర్గం కో కన్వీనర్ తాడూరి చంద్రం, కంభంపాటి సతీష్, భవాని కుమ్మర సంఘం అధ్యక్షుడు ఆరూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి రధారపు గిరి, కోశాధికారి ఖమ్మంపాటి మల్లేష్, గౌరవ సలహాదారులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, కంభంపాటి నరసింహ, నరుకూరి ఊసయ్య, కొలనుచెలిమి శంకరయ్య కుల సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

చిట్యాల జూలై 22(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ శ్రావణమాసం ఉత్సవాలు కరపత్రాలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు శ్రావణమాసం పురస్కరించుకొని పట్టణంలోనే



అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ చైర్మన్ మరుగున ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈనెల 25న మొదటి శుక్రవారం రోజు శాకంబరీ అలంకరణ గోపూజ అమ్మవారి కి అభిషేకం వడి బియ్యం పోయుట, ఆగస్టు ఒకటిన రెండవ శుక్రవారం పుష్పాభిషేకం, ఆగస్టు 8న మూడవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, ఆగస్టు 15 నాలుగో శుక్రవారం కుంకుమార్చన, ఆగస్ట్ 22 ఐదవ శుక్రవారం ఆవుపాలతో అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వాసుదేవ శర్మ ఆల్ ఆలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం బుద్ధ విమల కృష్ణమూర్తి రుద్రారపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

చిట్యాల జులై 22(సాక్ష్యం):
చిట్యాల మండలం నేరడ గ్రామంలో 2025-26 వన మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున గ్రామంలో ఇంటింటికి పంచాయతీ కార్యదర్శి మేకల వెంకటేశ్వరావు, ఫీల్డ్ అసిస్టెంట్ వడ్డగాని రాధ, కారోబార్ మూశం శ్రీనివాస్ లు పంపిణీ చేసి మొక్కలు బ్రతికే విధంగా చూడాలని,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- ప్రభుత్వం పేదల అవసరాలను గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుండడం అభినందనీయం**

**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

చౌటుప్పల్ జులై 22 (సాక్ష్యం )
రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ లోని బిఆర్కే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఇతర ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదలకు రేషన్ కార్డు మంజూరు చేసి, ప్రతి అర్హునికి కార్డు తో సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు. గతంలో రేషన్ ద్వారా వచ్చిన నాణ్యతలేని బియ్యం దళారుల చేతిలో పోయేదని, ఇప్పుడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారులకు ఉపయోగపడేలా ప్రభుత్వం వ్యవస్థను



మెరుగుపరిచిందన్నారు. తాను సభాముఖంగా హామీ ఇచ్చినట్లు రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం అని, ఎవరికి అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులు అంతా బాధ్యతతో పని చేయాలని సూచించారు. అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వడం కూడా ప్రభుత్వ కర్తవ్యం అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారు గత ప్రభుత్వం కాలంలో నిరాశ చెందారని వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్రాన్ని రాష్ట్రానికి తెలంగాణను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీని అని తెలిపారు. పేదలకు న్యాయం చేయగలిగేది కూడా కాంగ్రెస్ పార్టీ నే నని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ఏది ఇవ్వకపోగా పాత కార్డులో పేర్లు కూడా జోడించలేకపోయిందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పేదల అవసరాలను గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుండడం అభినందనీయం అన్నారు. దళితులు, బీసీలకు సరైన విధంగా సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ వీరాబాయి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎండి బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, అంతటి బాలరాజు, బొడిగ బాలకృష్ణ, చింతల సాయిలు సంద గళ్ళ సతీష్, బత్తుల విప్లవ్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడమే నేతన్న భరోసా పథకం

### - తెలంగాణ జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్

చౌటుప్పల్ జులై 22 (సాక్ష్యం )
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటైన నేతన్న





భరోసా పథకం ద్వారా ప్రతి చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తుందని తెలంగాణ జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ చేనేత కార్మికులకు భరోసా ఇచ్చారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మవంశీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న తెలంగాణ నేతన్న భరోసా, నేతన్న భద్రత, నేతన్న పొదుపు మరియు రుణమాఫీ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ చేనేత జౌళి మరియు హస్తకళల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయర్ హాజరై నేతన్న భరోసా పథకం యొక్క విధివిధానాలను చేనేత కార్మికులకు వివరించారు. చేనేత కార్మికుడు సంవత్సర కాలంలో కనిష్టంగా నాలుగు వార్పులు అనగా 28 చీరలు నేసి వాటిపై తెలంగాణ హ్యాండ్లూమ్ లేబుల్స్ అంటించి సహాయ సంచాలకులు కార్యాలయానికి తెలియజేయడంతో, ప్రతి చేనేత కార్మికుడికి 18000/- రూపాయలు వారి అనుబంధ కార్మికులకు 6000/- రూపాయల చొప్పున వారి ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుంది అని తెలియజేసినారు. అదేవిధంగా రుణమాఫీ, నేతన్న భద్రత గురించి నేతన్నలకు పూర్తిగా అవగాహన కల్పించారు.
ఇట్టి అవగాహన సదస్సుకు చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు బి శ్రీనివాస్ రెడ్డి , సంయుక్త సంచాలకులు బి ఇందుమతి, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి. పద్మ, యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు ఎ .శ్రీనివాస్, నల్లగొండ జిల్లా సహాయ సంచాలకులు ఎస్. ద్వారక, ఆ శాఖ డివోలు, ఎ.డి.ఓ లు, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెన్నుముక సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం

### - న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల

మిర్యాలగూడ డివిజన్ జులై 22 (సాక్ష్యం న్యూస్):
పని ఒత్తిడి వలన వెన్నుముక సమస్యలు వస్తున్నాయని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ మహిళ గత ఆరు నెలలుగా




వెన్ను నొప్పితో బాధపడుతూ అశ్రద్ధ చేసిందన్నారు. నొప్పి తీవ్రతరం కావడంతో నడవలేని స్థితిలో ఉన్న ఆ మహిళ హైదరాబాదులోని మలక్పేట్ లో గల యశోద హాస్పిటల్ ను సంప్రదించిందన్నారు. ఆమెకు వైద్య పరీక్షలను నిర్వహించిన అనంతరం వెన్ను భాగములో కణతి ఏర్పడిందని తెలిపారు. అత్యంత ఆధునిక వైద్య సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బందు లేకుండా వెన్నుముకలో ఏర్పడిన కనితిని తొలగించిన కొలది రోజుల్లోనే ఆమె యధావిధిగా తన దైనందిన జీవిత పనులను చేసుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు వెన్నుముక సమస్యలు వస్తే తక్షణమే చూపించుకోవడం మంచిదని గుర్తు చేశారు ఆయన వెంట యశోద హాస్పిటల్ సిబ్బంది వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిజాం నిరంకుశత్వంపై గలమెత్తిన కవి దాశరధి

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం

మిర్యాలగూడ, జూలై 22 (సాక్ష్యం న్యూస్):



మిర్యాలగూడ మండలం నందు దాశరధి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింద ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడీకి, అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన కవి దాశరధి కృష్ణమాచార్య 19 సంవత్సరాల వయసులోనే నిజాం ప్రభుత్వం ఇందూరు జైలులో వేస్తే పండ్లు తోముకునే బొగ్గుతో జైలు గోడలపై నిజాం ప్రభువును ధిక్కరిస్తూ ముసలి నక్కకు రాచరికం దక్కునే మా నిజాము రాజు తరతరాల బూజు అంటూ ధిక్కరించి తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కవి. నా గీతావళి ఎందాక ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంనకు అగ్గిపెట్టెదను అని నిజామును దిక్కరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ కలం ద్వారా గలం ద్వారా ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరధి కృష్ణమాచార్య ఇంత ధిక్కార స్వరాన్ని వినిపిస్తూ కూడా సినీ కవిగా ముసి ముసి నవ్వులు నవ్వుతూ చలాకి నవ్వులు రువ్వుతూ అఃటూ సినీ వినీల ఆకాశంలో వేగుచుక్కగా అద్భుత పాటలను రాసిన కవిగా కీర్తి పొందాడు. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతగా ఉన్న కృష్ణమాచార్యులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జలరాం, చంద్రకళ, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## వర్షానికి మూసుకుపోయిన డ్రైనేజ్ పైపులైను పనులను చేపట్టిన హెచ్ ఎం డబ్ల్యు ఎస్ సిబ్బంది

అల్వాల్ సర్కిల్ జూలై 22 (సాక్ష్యం న్యూస్):
వెంకటాపురం డివిజన్ పరిధిలోని చిత్తరయ్య కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి డ్రైనేజ్ పైపులైన్లు మూసుకుపోయి రోడ్డుపై మురుగునీరు పారడంతో కాలనీవాసులు కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ కు దృష్టికి తీసుకు వెళ్లడంతో కార్పొరేటర్ హెచ్ఎండబ్ల్యూఎస్ సిబ్బందితో మాట్లాడి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జనార్ధన్, విజయ్ శేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తాం

**కనీస వేతనాలు అమలు అయ్యేవరకు పోరాటం నిర్వహిస్తాం**
**ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి**
**ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి**

నారాయణఖేడ్, జూలై 22( సాక్ష్యం న్యూస్ ): సంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి కోరారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా కార్మిక



సమస్యల పైన నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా కూడా ఆందోళన చేపడతారని అన్నారు కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కార్మికుల వ్యతిరేకంగా చట్టాలకు ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్న సంఘం జిల్లా మహాసభలు సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా ఈ మహాసభలో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఎఫ్ సి అమాలి కార్మికుల గ్రామపంచాయతీ మున్సిపల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే కార్మికుల సమస్యల పైన ఏఎన్ఎం సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు ఈ జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పైన ఈ మహాసభ చర్చించడం జరుగుతుంది ఈ మహాసభ లో తీసుకున్న నిర్ణయాలను అమలయ్యే వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు అశోక్ కాశీనాథ్ శివరాజ్ పందరి తదితరులు పాల్గొన్నారు.

# బుధరావుపేట హాస్టల్ కేర్ టేకర్ ని సస్పెండ్ చేయాలి

**ఏబీవీపీ తెలంగాణ హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్**

ఖానాపురం, జులై22 (సాక్ష్యం న్యూస్ ) : విధులకు సరిగ్గా హాజరుకాని హాస్టల్ కేర్ టేకర్ ని సస్పెండ్ చేయాలని ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ అన్నారు. ఏబీవీపీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హాస్టల్ పర్యటనలో భాగంగా ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ ఖానాపురం



మండలం బుధరావుపేటలోని మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈసందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పురుగుల అన్నం, కుళ్ళి పోయిన కూరగాయలు ,డోర్స్ లేని గదుల,శుభ్రత లేని వాష్ రూమ్ లు దర్శనమిచ్చాయని ఆయన అన్నారు. కేర్ టేకర్ అందుబాటులో లేక పోవడంతో విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మోనును పాటించడంలేదని విమర్శించారు. సరైన సమయంలో కోడిగుడ్లు అందడంలేదనే సాకుతో విద్యార్థినిలకు కోడిగుడ్లు పెట్టడం పూర్తిగా మానేశారన్నారు. నాణ్యత కలిగిన కూరగాయలు సరఫరా చేయడంలేదు. కూరగాయల కాంట్రాక్ట్ ని తప్పించాలని డిమాండ్ చేశారు. విధులకు సరిగ్గా రాని హాస్టల్ కేర్ టేకర్ ని సస్పెండ్ చేయాలన్నారు. సరి పడా సిబ్బందిని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్, గణేష్,సిద్దు, చరణ్,గౌతం తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డులు : ఎమ్మెల్యే వేముల వీరేశం

## చిట్యాల మండలంలో 1600 పైచిలుకు రేషన్ కార్డులు మంజూరి

చిట్యాల జూలై 22(సాక్ష్యం): ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక ప్రతి ఒక లబ్ధిదారునికి రేషన్ కార్డు అందజేస్తున్నామని నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు చిట్యాల పట్టణంలో మండలానికి మంజూరైన రేషన్ కార్డులు,కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్డిఓ అశోక్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డ్ కూడా ఇవ్వలేదని అన్నారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం ఇస్తుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని బిఆర్ఎస్ పార్టీ అనేక అసత్య ప్రచారాలు చేస్తున్నారనీ విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే సన్నబియ్యం కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నియెజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజురు చేసిందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ బంగారు తెలంగాణ తెస్తామని చెప్పి అప్పుల తెలంగాణ గా మార్చిన విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చిట్యాల మండలంలో 1600 పైచిలుకు నూతన రేషన్ కార్డులు,500కు పైగా ఇందిరమ్మనులు మంజూరు చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు



దొరల పాలనను పడగొట్టి ప్రజా పాలనను తీసుకొస్తానని చెప్పి నేడు అధికారంలోకి రాగానే రేషన్ కార్డులను మంజూరి చేస్తున్నామని, ఆహారభద్రత, పేదలకు ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. కేసీఆర్ ఆనాడు సీఎం గా ఉన్నప్పుడు ఇండ్లు ఇస్తా అని మర్చిపోయింద్రని బిఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి నల్లగొండ జిల్లాకు చేసింది ఏమీ లేదని గడిచిన పదేండ్ల పాలనలో రేషన్ బియ్యం దందా చేసినారు తప్ప కొత్త రేషన్ కార్డులు సన్న బియ్యం ఇవ్వలేదన్నారు. 8లక్షల కోట్ల అప్పు చేసిన గత బిఆర్ఎస్ నేడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని శివన్నగూడెం,అయిటిపాముల,నక్కల గండి,డిండి, ఉదయ సముద్రం ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయిందని,ధర్మారెడ్డి,పిల్లాయి పల్లి కాలువల మరమ్మత్తు గాలికొదిలేసారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆర్డీవో అశోక్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఇంకా ఎవరైనా అర్హత కలిగి రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉమ్మడి నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి,ఎమ్మార్వో జి కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,కమిషనర్ దండు శ్రీనివాస్,ఏ ఎంసీ చైర్మన్ నర్రా వినోదా మోహన్ రెడ్డి,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట రెడ్డి,సీఐ కైగూరి నాగరాజు,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,నాయకులు పోకల దేవదాస్,మాజీ ఏ ఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,వడ్డేపల్లి లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,మారగొని ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ఆవుల యాదయ్య,జనగాం రవీందర్ గౌడ్,అద్దెల నర్సిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కోనేటి యాదగిరి, పందిరి రమేష్ కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, దేశబోయిన మల్లమ్మ, కక్కిరేణి బొందయ్య,ఎస్కే ఇబ్రహీం, కొంపెల్లి వెంకట్ రెడ్డి,అంతటి పారిజాత నరసింహ గౌడ్,అంతటి వెంకటేష్ గౌడ్,నీలకంఠం లింగస్వామి,పాటి దివాకర్ రెడ్డి,ఏళ్ళ వెంకటరెడ్డి,కట్టగూరి మల్లేష్,బట్టు ఐలేష్,పల్లపు బుద్ధుడు,నాగంపల్లి కిషోర్, బోయపల్లి వెంకన్న గౌడ్, మల్లెబోయిన మల్లేష్,బొబ్బలి రాంరెడ్డి, ఏర్పుల పరమేష్,కోసనం అశోక్, సల్లరాజు,కళ్ళెం నరసింహ, బైకాని స్వామి పలువురు అధికారులు,నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఆర్మూర్‌లో ప్రకంపనలు సృష్టిస్తే ఖబడ్దార్

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హెచ్చరిక**

**ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన**

**ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక, మొరం**

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 22: ప్రశాంత ఆర్మూర్లో ప్రకంపనాలు సృష్టించే ఆలోచనలు చేస్తున్న వారిపై ఉపేక్షించేది లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని పలు ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఆవరణను, తాసిల్దార్ కార్యాలయ ఆవరణను అధికారులతో కలిసిఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రశాంత ఆర్మూర్ పట్టణంలోకొందరుఉద్దేశపూర్వకంగా అలజడులను సృష్టించే కార్యక్రమాలు చేపడుతున్నారని ఇది మంచిది కాదని ఆయన అన్నారు. తాతల కాలం నాటి తాసిల్దార్ కార్యాలయం శిథిలవస్థకు చేరినందున నూతన భవన నిర్మాణం, మహిళా పోలీస్ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్నిర్మాణంచేపడతామన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలోకుల సంఘాలకు, వివిధకమ్యూనిటీ లకు ఇచ్చిన 10 శాతం ప్రభుత్వ భూమిలో పలు సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై సమగ్ర



విచారణ కొరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదికలు పంపించడం జరిగిందని అన్నారు. ఇచ్చిన స్థలాలే



కాకుండా వాటి స్థలాలలో నిర్మాణానికి కూడా ప్రభుత్వం ద్వారా నిధులు సమకూర్చే హామీ తనదని అన్నారు. మున్సిపల్ పరిధిలోని కోటార్ మోర్ చెరువు ప్రాంతంలో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారని, ఈ స్థలాలలో ప్రభుత్వ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే కొన్ని స్థలాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని స్థానిక మున్సిపల్ కమిషనర్ వాటిపై సమగ్ర నివేదికలు తయారు చేస్తున్నారని అన్నారు. నిత్యం ముఖాలు చూసుకునే ప్రజలు,కమ్యూనిటీల పేరట మరణ హోమాలకు పాల్పడవద్దని అన్నారు.

ఆర్మూర్ నియోజకవర్గంలో మొరం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందనీ ,అతి త్వరలోనే సీఎం పర్యటన నియోజకవర్గంలో ఉంటుంది అని సీఎంపర్యటనతో నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో లబ్ది చేకూరుతుంది అని ,పింఛన్లు, రేషన్ కార్డులు నిరంతరం పక్రియ అని స్థానిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయం అని ఎంపీ ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ కూడా గెలుస్తాం అని ఎమ్మెల్యే అన్నారు, ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో రాజగౌడ్, ఏసీపీవెంకటేశ్వరరావు,మున్సిపల్ కమిషనర్ రాజు,డిప్యూటీ తహశీల్దార్ సుజాత,బీజేపీ నాయకులు గోవింద్ పెట్ ఎంపీటీసీ రాజు,మాజీ జడ్పీటీసీ సందన్న, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,జగిర్దార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహాకారం

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) : ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహాకారం అవుతుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ



హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ మంత్రి కొండా సురేఖ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ గారు మాట్లాడుతూ ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్న నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోరాని ఆలోచన విధానం ఈరోజు సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యం సరఫరాఅవుతుందని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# ప్రజా పాలనలో పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వరా ..?

## కలెక్టరేట్ ముట్టడిలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : ప్రజా పాలనలో పేదలకు నిలువ నీడ ఇంటి స్థలాలు పట్టాలు కనీస



సదుపాయాలు కల్పించరా అని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రశ్నించారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేదలు తమ సమస్యలు పరిష్కరించాలని వరంగల్ ఏకశిలా పార్కు నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గాదగోని రవి మాట్లాడుతూ పేదలకు ఎన్నికల హామీలను వర్తింపజేసి అమలు చేయకపోతే ఉధృతమైన ప్రజా పోరాటం తప్పవని హెచ్చరించారు. అట్టడుగు వర్గాన ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం కొద్ది మంది ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సాకుగా చూపించి ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన నేటికీ ఏ ఒక్క పేదవాడికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వకపోవడమే ఎందుకు నిదర్శనం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారు తప్ప అసలైన పేదవారికి మంజూరి ఇవ్వటం లేదన్నారు. నిలువ నీడ లేని పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాల్సింది పోయి



కబ్జాదారులకు వ%శీ%త పడుతూ పేదలను ఖాళీ చేయించే కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు రోడ్లు డ్రైనేజీ కరెంటు ఇంటి నెంబర్లు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ లు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పదివేల మంది పేదలు అనేక సంవత్సరాల క్రితం నుండి ప్రభుత్వ భూములను రక్షించి గుడిసెలు వేసుకుని తలదాచుకుంటున్నారన్నారు. అలాంటి వారికి ఇంటి పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా గత ప్రభుత్వములే ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వరంగల్ నగర పరిధిలోని జక్కలొద్ది లెనిన్ నగర్ బెస్తం చెరువు నానిమియా తోట రాజీవ్ గృహకల్ప మైసయ్య నగర్ పిఏ నగర్ ఓంకార్ నగర్ ఆర్ఎస్ నగర్ ఓఎస్ నగర్ సుందరయ్య నగర్ ఎంఎచ్ నగర్, నర్సంపేట పట్టణంలోని జ్యోతి బస్ నగర్ కారల్ మార్క్స్ కాలనీ తదితర కాలనీలను తక్షణమే అధికార యంత్రాంగ%శీ% సందర్శించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని లేకపోతే పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం కేటాయించే ఇందిరమ్మ ఇండ్లలో గుడిసె వాసులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్ కార్యాలయ ప్రతినిధికి సమస్యలతో కూడిన మెమొరాండాన్ని ఇచ్చి వారి హామీ తో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి నర్ర ప్రతాప్ మంద రవి నాగేల్లి కొమురయ్య యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ మహిళ సంఘం జిల్లా కార్యదర్శులు కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ మహమ్మద్ అక్బరుద్దీన్ మహమ్మద్ ఇస్మాయిల్ తాటికాయల రత్నం గణిపాక ఓదేలు నరసయ్య నలివెల రవి మాలి ప్రభాకర్ పరిమెల గోవర్ధన్ రాజు బజ్జం కోటేశ్వరరావు మైదం వేణు వీరస్వామి శేఖర్ కళా ఆశా బేగం సుభాష్ మాధవి పెద్ద లావణ్య డాసారపు అనిల్ పూలమ్మ సునీత నరసయ్య కైసర్ బేగం జెట్టిరాజు రేణుక భరత్ మల్లయ్య లావణ్య సునీత ప్రమీల బిందు విమల ప్రమీల పద్మ అశోక్ జయమ్మ రఘుపతి ఉసిల్ల శ్రీనివాస్ వినయ్ లక్ష్మణ్ యాదయ్య యమున వెంకన్న స్వప్న సల్మా విజయ తదితరులతో పాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

## మద్యం పేరుతో కోట్లు వెనకేసుకుంటున్నారు

**టిడిపి,జనసేన నేతలకు మద్యం దుకాణాల కేటాయింపు**

**వైకాపా హయాంలో ఇలాంటి దోపిడీ జరగలేదు: భూమన**

తిరుపతి,జులై 22(సాక్ష్యం): మద్యం కుంభకోణం పేరుతో అక్రమ అరెస్టులకు కూటమి ప్రభుత్వం పాల్పడుతొందని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మీదా ఏ సెక్షన్ లు అయితే పెట్టారో వాటినే వైసిపి నేతలపై పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మద్యం స్కాం ఎక్కడ బయట పడుతుందనే భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సూమారు 4 వేల మద్యం షాపులను టీడీపీ, జనసేన పార్టీ నేతలకు ఇచ్చారు.. నెలకు రూ. 3 వేల కోట్లను కూటమి ప్రభుత్వ బిగ్ బాస్ లకు మూడుపులు చేరుతున్నాయి.. 14 శాతం కమిషన్ పెంచి షాపుల నుంచి 8 వేల కోట్ల రూపాయలు సేకరించి మూడుపులు రూపంలో ప్రభుత్వ బిగ్ బాస్ కు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి బాటిల్ కు 10 నుంచి 20 రూపాయల వరకు అధికంగా అమ్ముకుంటూ డబ్బుల దాచుకుంటున్నాని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అయితే, ఏ మద్యం తాగినా ఆరోగ్యానికి హానికరమే.. ప్రభుత్వం అమ్ముతున్న రూ. 99లకే చీప్ లిక్కర్ బాటిల్ తో తీవ్రమైన అనారోగ్యాలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే భూమన అన్నారు. రాష్ట్రంలో మద్యం ఎరులా పారుతున్న ప్రభుత్వానికి మాత్రం ఆదాయం రాలేదు.. ఆ ఆదాయన్ని బిగ్ బాస్ జేబులో వేసుకుంటున్నారు.. వైసీపీ ప్రభుత్వం హయంలో మద్యం పాలసీతో ప్రజలకు ఎంతో మేలు జరిగింది.. వైసీపీ హయంలో ఏ ఒక్క తాగుబోతు ప్రజలకు ఇబ్బంది కలిగించలేదు.. కూటమి ప్రభుత్వంలో ఏకంగా తిరుమలలోనే మద్యం తాగుతున్నారుని ఆరోపించారు. వైసీపీ హయంలో మద్యంలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు అని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు.

## పి-4పై ఎపిలో సర్వేకు సిద్ధం

12 ప్రశ్నలతో వివరాల సేకరణ

అమరావతి,జులై 22(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పి-4 కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం అవుతుంది. గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే జరగనుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయనున్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్ ఉంది. కారు ఉందా, బైక్, టీవీ, ఫ్రిజ్, భూమి ఉన్నాయా అనే ప్రశ్నలు సర్వేలో అడగనున్నారు. అలాగే, ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే చేస్తుంది. భవిష్యత్ లో ఉద్యోగం కావాలా, బ్యాంక్ లోన్ కావాలా లేదా బిజినెస్ పెట్టుకుంటారా అంటూ ఇలా వివిధ ప్రశ్నలపై సర్వే చేయనున్నారు. వ్యవసాయ రుణాలు, ఆదాయ అభివృద్ధి కోసం ఏం కావాలి అనే అంశంపై కూడా ప్రశ్నించనున్నారు. వచ్చే నెల 5వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం.. ఆగస్ట్ 15వ తేదీ వరకు బంగారు కుటుంబాల వివరాలను ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది.

## ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీల గొడవ

హరిహరవీరమల్లుపై బాలినేని ఫ్లెక్సీల తొలగింపు

ఒంగోలు,జులై 22(సాక్ష్యం): ప్రకాశం జిల్లా ఒంగోలులో మరోసారి ఫ్లెక్సీల రగడ రచ్చకెక్కింది. డిప్యూటీ- సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా సినిమా 'హరిహర వీరమల్లు' మూవీ ఫ్లెక్సీలను తొలగించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫోటోలతో హరిహర వీరమల్లు ఫ్లెక్సీలు ఒంగోలులో ఏర్పాటు చేశారు. బాలినేని ఫోటోలతో ఏర్పాటు- చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ఫ్లెక్సీల తొలగింపును బాలినేని అనుచరులు తప్పుపట్టారు. మున్సిపల్ అధికారుల అనుమతి ఇవ్వటంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి ఫ్లెక్సీలను బాలినేని అనుచరులు యధాస్థానంలో ఏర్పాటు చేశారు.

అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బాలినేనికి పవన్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. బాలినేని జనసేనలో చేరికని గత కొంతకాలంగా టీడీపీ, జనసేన క్యాడర్ వ్యతిరేస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా జులై 24 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా తన ఫోటోలతో వీరమల్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను తొలగించగా.. మున్సిపల్ అధికారుల అనుమతితో తిరిగి యధాస్థానంలో ఏర్పాటు- చేశారు.

## దళిత యువకుడు సుబ్రమణ్యం హత్య కేసు

తదుపరి విచారణకు ఎస్సీఎస్టీ కోర్టు అనుమతి

రాజమహేంద్రవరం,జులై 22(సాక్ష్యం): వైకాపా ప్రభుత్వ హయాంలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రమణ్యం కేసులో కదలిక వచ్చింది. అప్పట్లో ఈ హత్య సంచలనం రేపింది. వైకాపా నేత అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తదుపరి విచారణకు రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2022 మే 19న కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన వైకాపా నేత అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక బాధిత కుటు-ంబానికి పరిహారం అందజేయడంతో పాటు- న్యాయ సలహాలకు ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావును నియమించారు.

## క్వార్జ్ కేసులో అక్రమాల పుట్ట

మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ హస్తం

నెల్లూరు,జులై 22(సాక్ష్యం): క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగుస్తోంది. విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు- సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు- అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ- పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు.

# తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

**తిరుమల కార్యాలయాలన్నింటికి ఒకే పరిపాలనా భవనం**

**అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం**

**ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ**

**టిటిడి పలుకీలక నిర్ణయాలు వెల్లడించిన ఇవో, ఛైర్మన్**

తిరుమల,జులై 22(సాక్ష్యం): తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఛైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ- నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు



కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు- వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు- ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉ ండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు- నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉ ండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.

# మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

**వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం**

**నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు**

**రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు**

**బదిరింపు రాజకీయాలను జగన్ మానాలి**

**మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,జులై 22(సాక్ష్యం): మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.మంగళవారం పవన్ మీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి



వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహరించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించుకోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉ ద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహారిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# పక్కాగా ఫసల్ బీమా యోజన అమలు

**పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించా**

**ఢిల్లీలో టిడిపి కార్యాలయ నిర్మాణం కోసం కృషి**

**టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**

న్యూఢిల్లీ,జులై 22(సాక్ష్యం): ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు తీరుపై పార్లమెంట్‌లో ప్రస్తావించానని టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ప్రతి పంటకు బీమా ఉండాలని, పంట నష్టం జరగకుండా చూడాలని కోరామని అన్నారు. వైసీపీ రైతు ప్రభుత్వమని చెప్పింది.. కానీ పూర్తిగా రైతులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం ఢిల్లీలో కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పంట బీమా క్లెయిమ్‌లో.. అత్యధికంగా 40 శాతం మంది రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారని వివరించారు. మొత్తం రూ. 6,604 కోట్ల పెండింగ్ బీమా క్లెయిమ్స్‌లో.. ఆంధ్రప్రదేశ్ రైతులకే రూ.2,565 కోట్లు పెండింగ్‌లో ఉ ందని వెల్లడించారు. 2022 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 30 లక్షల మంది రైతులు బీమా కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాయలసీమ ప్రాంతం తీవ్రంగా ప్రభావితం అయ్యిందని తెలిపారు. కర్నూల్ జిల్లాలో 4లక్షల మంది, అనంతపురంలో 3 లక్షలు, కడపలో 2 లక్షలు, సత్యసాయి జిల్లాలో 2 లక్షల మంది రైతులు పంట నష్ట బీమా పరిహారాన్ని పొందలేకపోయారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రబీ, ఖరీఫ్ పంటల సీజన్‌లో జగన్ ప్రభుత్వం రైతులని నిర్లక్ష్యం చేసిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. ఇకపోతే ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. దేశ రాజధానిలో టీడీపీ కార్యాలయం ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సూచించారని అన్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాలా ఖట్టర్‌ను కలిశామని.. ఢిల్లీలో టీడీపీ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరామని చెప్పుకొచ్చారు. గతంలో టీడీపీ కార్యాలయం కోసం స్థల పరిశీలన జరిగిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గుర్తుచేశారు.

## జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

అమరావతి,జులై 22(సాక్ష్యం): ఆంధప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ ఉప సంఘం కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉ త్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశిరచాలని చెప్పుకొచ్చింది. అలాగే, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరిహద్దులు నిర్ణయించాలని తెలిపింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉ త్తర్వుల్లో పేర్కొనింది.

# త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

నంద్యాల,జులై 22(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉ న్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించంచారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు- కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు- ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

## తిరుమలలో కొత్త శ్రీవాణి కౌంటర్

లాంఛనంగా ప్రారంభించిన టిటిడి

తిరుమల,జులై 22(సాక్ష్యం): తిరుమలలో నూతన శ్రీవాణి దర్శన టికెట్ల జారీ కేంద్రం ప్రారంభమైంది.

అన్నమయ్య భవనం ఎదురుగా టికెట్ల కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు ప్రారంభించారు. శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్లలో నిలబడుతున్నారని బీఆర్ నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో సులభతరంగా టికెట్లు జారీ చేసేందుకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో రూ.60లక్షల వ్యయంతో నూతన కౌంటర్లను నిర్మించినట్లు చెప్పారు. బుధవారం నుంచే ఈ కౌంటర్ల ద్వారా టికెట్ల పంపిణీ ప్రారంభమవుతుందని.. భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు జెఇవో ఆఫీస్ పక్కన కౌంటర్ ఉండేది. అనంతరం హెచ్‌వీసీ, ఏఎన్సీ ప్రాంతాల్లో భక్తుల సౌలభ్యం కోసం నూతనంగా ఆధునీకరించిన ఉప విచారణ కార్యాలయాలను తితిదే ఛైర్మన్ ప్రారంభించారు. భక్తుల కోసం ఏర్పాటు- చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తితిదే బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, జంగా కృష్ణమూర్తి, భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్, సదాశివరావు, నర్సిరెడ్డి, జానకీదేవి, తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్యచౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విఎస్‌కు సిపిఎం నేతల నివాళి

విజయవాడ,జులై 22(సాక్ష్యం): కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్‌కు నివాళి కార్యక్రమం మంగళవారం విజయవాడలోని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ- సభ్యులు కె లోకనాథం, డి రమాదేవి, పార్టీ పూర్వ కార్యదర్శి పి మధు, ఇతర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని నివాళి అర్పించారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్ష్యం

రాష్ట్రీయం

హైదరాబాద్
బుధవారం 23 జూలై 2025



## వెల్టూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు వెల్టూరు గ్రామంలో లబ్ధిదారులు పెంటయ్య 43,500 ఈశ్వరయ్య 26,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ పేదల పెన్నిధి అని, చింత ప్రభాకర్ చేతులమీదుగా సీఎం ఆర్ అఫ్ చెక్కులు కోట్ల రూపాయల లో పంపిణీ చేయడం జరిగింది అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చింత ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణ సత్యనారాయణ పాండు సురేష్ చోటు దేవయ్య సుందర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు



**మెట్ పల్లి,(సాక్ష్యం న్యూస్ )** మెట్ పల్లి మండలం వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలో మంగళవారం వివిధ సేవ టికెట్స్,హుండీ ద్వారా నలభై వేల మూడు వందల ఇరువై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చిందని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్లుల్ల గ్రామపంచాయతీ కార్యాలయ పంచాయతీ సెక్రటరీ సిహెచ్ నారాయణ,వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్,గుంటుక కేశవ్,మేత నర్సమ్మ పాల్గొన్నారు.పోలీస్ లు భక్తులకు,ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా బందోబస్తు చేపట్టారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి



**సాక్ష్యంన్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో పిల్లుట్ల గ్రామానికి చెందిన సోమన్న గారి పోచ గౌడు హాస్పిటల్ ఖర్చులకు 51,000 వేల రూపాయలసీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి, పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, మాజీ ఎంపీటీసీ గొల్ల నాగయ్య ,గుర్రాల గణేష్ ,సంద్ర సతీష్, సంద్ర సుదర్శన్ ,బుర్ర పోచ గౌడ్, పిల్లి మధు ,పిల్లి కృష్ణ, దప్పు నర్సింలు ,చింత మధు, కమ్మరి సురేష్ ,పాలదుగు వెంకటేష్ ,బోను పుల్లయ్య, గుర్రాల సాయిలు, గుల్లయ్య గారి రామచంద్ర,పిల్లి శ్రీనివాస్ , దాసరి వీరేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా హత్య





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివ్వంపేట మండల కేంద్రంలోని మగ్దుంపూర్ శివారులో చోటుచేసుకుంది. నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని తలపై బండరాయితో కొట్టి చంపినట్లు అనవాళ్లు కనిపిస్తున్నాయి అని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులసమాచారం మేరకు సంఘటన స్థలానికి సిఐ రంగాకృష్ణ, ఎస్సై మధుకర్ రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ.. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చిన తర్వాత పరిశీలించి, మృతుదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిస్తామని తెలిపారు. మృతున్ని సంఘటన స్థలాన్ని వద్దనే చంపారా లేదా వేరే చోట చంపి ఇక్కడ పడి వేశార అనే కోణంలో పరిశీలిస్తున్నారు.

## వసతి గృహం వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేసి వారి కుమారుని కఠినంగా శిక్షించాలి



ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**నారాయణఖేడ్ జూలై 22( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో వార్డెన్ శారద కుమారుడు కర్ర రాజేష్ నాయక్ విద్యార్థినిలతో దురుసుగా ప్రవర్తించినందున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వసతి గృహం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ ఓవైపు ప్రభుత్వం పై అధికారులు విద్యార్థి సంఘ నాయకులను ప్రింట్ మరియు మీడియాను ప్రవేశం లేదంటూ ఎక్కడికి అక్కడ కట్టడి చేస్తూ ఈరోజు వార్డెన్ కుమారుడు నేరుగానికి వసతి గృహానికి వెళ్తూ విద్యార్థినులతో దురుసుగా ప్రవర్తించి వారిపై చేతులు వేస్తూ దుర్భాషలాడుతున్నందున వారిని ఫోక్సో, నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడికి కఠిన యావజ్జీవ కారాగార శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మంచి ఉద్దేశంతో హాస్టల్లో ఉంటూ తమ విద్యార్థులు చదువుకొని బాగు పడతారని చదువుకోవడానికి పంపిస్తే వార్డెన్ కుమారుడు ఈ విధంగా చేయడం దారుణం అన్నారు.గతంలో కూడా ఈ వార్డెన్ పని పనిచేసిన చోట ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ఇలాంటి వార్డెన్ వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ విధమైన చర్యలకు వార్డెన్లు ప్రోత్సహించి ఉన్నందునే ప్రభుత్వ వసతులు వాళ్ళు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపనులు వినిపిస్తున్నాయన్నారు. నిందితుడి పై చర్యలు తీసుకోకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అశోక్ ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా

## కలిసిన మాజీ సర్పంచ్ అంబేద్కర్



**కోదాడ జులై 22 (సాక్ష్యం )** కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా భాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డిని భీక్యాతండ మాజీ సర్పంచ్ బాణోతు అంబేద్కర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

### మెట్‌పల్లిలో ధర్నా



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** మెట్ పల్లి పట్టణంలోని జాతీయ రహదారి 63 పై సాగునీటికి రైతులు మంగళవారం రోడ్డెక్కారు.ఎస్సారెస్పీ ద్వార నీరు వదలాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ...ఇప్పటికే వరి పంటకు సిద్ధం చేసిన నారు ముదురుతుందన్నారు. మరోవైపు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక వర్షాధారిత పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దిక్కు తోచని పరిస్థితిలో రోడ్డెక్కాల్సి వచ్చిందని అన్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులకు నచ్చజేప్పే ప్రయత్నం చేసారు.

## మంత్రిని కలిసిన మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** హైదరాబాద్ సచివాలయం లో రాష్ట్ర %వాఎ,న్%,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రవర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని టీపీసీసీ డెలిగెట్ సుజిత్ రావు తో మర్యాద పూర్వకంగా కలిసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మొగిలిపేట మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,ముత్యంపేట వీడీసీ చైర్మన్ దామ రాజేష్,వీడీసీ వైస్ చైర్మన్ ముసా చిన్న రాజాం,వంగ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడితే ఖబద్దార్



**నారాయణఖేడ్ జూలై 22( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని బీసీ గర్ల్స్ హాస్టల్లో వార్డెన్ శారదా కుమారుడు విద్యార్థుల పట్ల అసభ్యంగా వ్యవహరించడని బీజేపీ పార్టీ, బీసీ యువత తీవ్రంగా ఖండించింది ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరికారి అరుణ్ రాజ్, బీసీ యువత నియోజకవర్గం అధ్యక్షులు దత్తు, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఈ ఘటన పై తీవ్రంగా మండిపడ్డారు.ఈ ఘటనకు కారకురాలైన హాస్టల్ వార్డెన్ శారదను, వర్కర్స్ ని వెంటనే సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలనీ అన్నారు. అలాగే నిందుతుని కాంగ్రెస్ పార్టీ నుండి కూడా భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో బీసీ హాస్టల్ విద్యార్థినిలతో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, మేకల జ్ఞానేశ్వర్ దళిత మోర్చా జిల్లా నాయకులు ఎకనాథ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

### ఇంటర్నేషనల్ ఆయుష్ కాంక్లేవ్"కు

## విశ్రాంత ఇంటర్ విద్యా అధికారి జీవన్ రావు



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ 22:** ఈ నెల 25 నుండి 27 వరకు దక్షిణ గోవా లోని ఐ. టి. సి. ఫార్చ్యూన్ రిసార్ట్ లో నిర్వహించనున్న "ఇంటర్నేషనల్ ఆయుష్ కాంక్లేవ్" సదస్సులో విశ్రాంత ఇంటర్ విద్య అధికారి, గుంజీళ్ల మాస్టారు అందె జీవన్ రావు " సూపర్ బ్రెయిన్ యోగా - ఎన్ అప్రాప్రియేట్ యోగిక్ ఎక్సర్ సైజ్ ఫర్ సుపీరియర్ ఇంటెలెక్ట్ అండ్ వెల్ బీయింగ్" అనే అంశం పై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించి ప్రసంగించనున్నారనీ నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి రవికుమార్ విశ్రాంత ఇంటర్ వృత్తి విద్యా ఆధికారి అందె జీవన్ రావును అభినందించారు.

## డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు రిపోర్టర్లను అరెస్ట్ చేసిన పోలీసులు



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Warangal P.S. Inavole Year 2025 FIR No. Date 21-07-2025
2. Acts & Section(s): 308(2),351(2),353(1),356(3),r/w 3(5) BNS
3. a) Occurrence of Offence: Day Monday Date & Time From 14-07-2025 09:03:00
Date & Time To Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 21-07-2025 09:00:00
General Diary Reference: Entry No 130 Date & Time 21-07-2025 09:00:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 1 KM, East Beat No. Beat 1
b) Address Place Inavolu Village Area/Mandal Inavolu Village Street/Village
City/District WARANGAL State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Kanaparthi Vikram Kumar, inavolu MRO Tahsildar
b) Father's /Husband's Name Narsaiah
c) Date/Year of Birth Age 48 Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation MRO Mobile No.
h) Address House No MRO of Inavol village Area/Mandal INAVOLU Street/Village
City/District WARANGAL State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Ravinder
b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Male

**వరంగల్ జులై22 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఐనవోలు తహసిల్దార్ పై ఆధారాలు లేని వార్తలు రాసి రూ. 2 లక్షలు డిమాండ్ చేయడంతో తహసీల్దార్ విక్రమ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు రవీందర్, రాజేందర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. ఎవరైనా రిపోర్టర్ల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తే,వారిపై ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

## యూరియా సరిపడా ఉంది.. రైతులు ఆందోళన చెంద వద్దు..

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**వరంగల్ జులై22 ( సాక్ష్యం న్యూస్ ) :** జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫెడ్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా, 11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట డిఎఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ కృష్ణ ఏ వో రాజిత తదితరులు ఉన్నారు.

## ఎస్‌బీఐ బ్యాంకు ఏర్పాటుకై ఎస్టీ కమిషన్‌కి వినతిపత్రం

### – జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్

**సాక్ష్యం న్యూస్ జూలై 22 దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండల కేంద్రంలో దాదాపు 35000 మంది జనాభా ఉండడం వలన మండల కేంద్రములో ఒక్క బ్యాంకుతో ప్రజలు లావాదేవీలకు ఇబ్బందులకు గురవుతున్నారు కావున స్థానిక మండల కేంద్రములోఎస్ బీ ఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కి మంగళవారం వినతి పత్రం అందించామని బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా గతంలో దంతాలపల్లి మండలానికి మంజూరైన ఎస్బిఐ బ్యాంక్ ను తొర్రూరుకు తరలించినారు. కావున జనాభా అధికమవడంతో ప్రజల ఇబ్బందులను ఆలోసించి ఎస్బిఐ బ్యాంక్ సౌకర్యం కల్పించాలని మనవి చేసినట్లు తెలిపారు.





# యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి






గ్రంథాలయ భవన ప్రారంభంలో మంత్రి సీతక్క

**ఉమ్మడివరంగల్ జూలై 22 జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** రుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీల తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్త గా నిర్మించిన టాయిలెట్ బ్లాక్ , కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రం లో డిసి సి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశం ను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాదుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్,కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్ బొక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి,పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్ బ్యాంక్ సీఈఓ .వజీర్ సుల్తాన్, డిజీఎం జంపాల అశోక్ , ఏజీఎం గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ,వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్ , గ్రంథ పాలకులు బి సమ్మక్క, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలుతో పాటు ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట పీఏసీఎస్‌లో యూరియా నిల్వల తనిఖీ

### తప్పుడు వదంతులు సృష్టించిన తప్పకుండ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**సాక్ష్యం న్యూస్, జూలై 22 శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయము ను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలతో పోల్చితే మన జిల్లాలో యూరియా కొరత లేదని రైతుల పంటలకు సరిపడే యూరియా ఉందని, ఎవరైనా కావాలని కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే మాత్రం తప్పకుండ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం శివ్వంపేట పీఏసీఎస్ బ్యాంకు గోదాములో ఉన్న యూరియా నిల్వలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా స్టాక్ ఎంతుంది.. ఇప్పటి వరకు రైతులకు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రరించారు.. ఇప్పుడున్న యూరియా సరిపోతుందా లేదా అని మండల వ్యవసాయకాధికారి లావణ్యను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, పలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, యూరియా లేదని ఎవరైనా సరే తప్పుడు వదంతులు సృష్టిస్తే, తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అన్ని పర్టీలైజర్ దుకాణాలలో ఎరువులకు సంబందించిన స్టాక్ వివరాలు తప్పకుండ ఉండాలని, ఎన్ని బ్యాగులు యూరియా ప్రస్తుతం దుకాణంలో ఉన్నాయో వివరాలు తెల్పేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని ఆయన ఆదేశించారు.పర్టీలైజర్ దుకాణాలను ప్రతి రోజు తనిఖీ చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యూరియా వివరాలను రెవిన్యూ అధికారులు తప్పకుండ తనిఖీ చేస్తారని, పోలీస్ అధికారులు కూడ విస్తృతంగా యూరియా తనిఖీలు చేపడతారని ఆయన వివరించారు. రైతులకు యూరియాను విక్రయించకుండా కంపెనీలకు, డీజిల్ తయారీదారులకు అమ్మితే డీలర్లపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.పర్టీలైజర్ దుకాణాల ద్వారా ఇదివరకు రైతులకు అమ్మిన యూరియా వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించి, గ్రామాలకు వెళ్లి రైతులు వేసిన పంట వివరాలు, యూరియా తీసుకున్నది.. వాడుకున్నది నిజమేనానని దర్యాప్తు చేయాలని ఆయన ఆదేశించారు.రైతుల పేర్లు చెప్పి ఇతరులకు యూరియాను అమ్మితే డీలర్ షిప్ లు రద్దు చేస్తామని, అన్ని షాపులలో యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.యూరియా కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని, బస్సులు, బహిరంగ ప్రదేశాలలో టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు అందుబాటులో ఉంచుతామని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, సీఈఓ మధు యాదవ్, ఏఓ లావణ్య, ఎఈఓ వినీత భవాని, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఉండేది రేపు వచ్చేది కూడా బీఆర్ఎస్ పార్టీ దే



**చిన్నకోడూరు న్యూస్ జూలై 22 సాక్ష్యం న్యూస్,** సిద్దిపేట గడ్డ మీద ఈ స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖయం అని చిన్నకోడూరు మండల %దీ=ా% పార్టీమండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. వారు మాట్లాడుతూ ఈరోజు స్థానిక కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి అవాస్తవ వార్తలు ఎలా ఉన్నాయి అంటే వాళ్ల పార్టీ నాయకుని వాళ్ళ పార్టీలో చేర్చుకొని బిఆర్ఎస్ పార్టీ నుంచి మా పార్టీలోకి వచ్చారని దుష్ప్రచారం చేస్తూ ఉన్నారు అని గత కొంతకాలంగా వాళ్ల పార్టీ నాయకులతో మంత్రులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నవారినే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చారని ప్రచారం చేయడం సిగ్గు చేటు..ఈ మండలంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకే సమన్వయం ఏ లేదు కాంగ్రెస్ పార్టీ ఒక నాయకుడు వచ్చి ఎస్సిసెల్ అధ్యక్షుడిని ప్రకటిస్తే అదే నాయకుడి సొంత సోదరుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆ పదవి చెల్లదు అని ప్రకటిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వాళ్ల కాంగ్రెస్ పార్టీ బలహీనపడ్డ విషయాన్ని వాళ్ల పార్టీ అంతర్గత విషయాలను, గ్రూపు రాజకీయాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ యొక్క కొత్త నాటకానికి తెర లేపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటుతున్న ప్రజలకు ఇంతవరకు చేసింది ఏమి లేదని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఏ పార్టీల నుంచైనా కాంగ్రెస్ పార్టీలోకి పోవడానికి ఏ ఒక్కరు కూడా సిద్ధంగా లేరు అని అన్నారు.ఈ కార్యక్రమం లో %దీ=ా% పార్టీ సీనియర్ నాయకులు, %ూాజూా% చైర్మన్‌లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, యువజన, విద్యార్థి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

- చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావియ్యకూడదు
- తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను మర్చిపోవద్దు
- సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి
- అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు
- తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి
- చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు
- నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట






**హుస్నాబాద్, జూలై 22 సాక్ష్యం న్యూస్,** విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ బాయ్స్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ జిల్లెలగడ్డ హుస్నాబాద్ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని అన్నారు. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి, మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్యామలత, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీ టీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి కృషి

### - అభివృద్ధి పై హరీష్ రావు అబద్దాలు ప్రచారం
### - కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి - డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



**చిన్న కోడూరు న్యూస్ : జూలై 22 సాక్ష్యం న్యూస్,** సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు ఇవ్వడం లేదని సిద్దిపేట %మీూా% హరీష్ రావు చేసిన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా కండిస్తున్నామని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గలవలె సిద్దిపేటకు కూడా నిధులు ఇస్తున్నారన్నారు.హరీష్ రావు నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతూ కాలమెల్లదీస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటకు నిధులు రావడం లేదని ,సీఎం అభివృద్ధికి సహకరించడం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు .ఇప్పటి వరకు సిద్దిపేట అభివృద్ధికోసం ఎన్నిసార్లు సీఎం ను కలిశావో చెప్పాలన్నారు .అభివృద్ధికి నిధులు కావాలని కోరిందే లేదన్నారు .హరీష్ రావు 10 సంవత్సరాలు మంత్రిగా ఉండి సిద్దిపేట అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు.వర్షం పడితే సిద్దిపేట రోడ్లు వాగులను తలపిస్తున్నాయన్నారు. స్థానిక సిద్దిపేటలో చాలాకాలనీలలో సీసీ రోడ్లు,మురికికాలువలు లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు . గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలు వచ్చిన వాటిని సరైన విదంగా వాడుకోక, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించలేక వర్షం పడితే నీరు రోడ్డుమీదకు వచ్చి ప్రజలకు నానాఇబ్బందులు గురవుతున్నారన్నారు. హరీష్ రావు ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలకు కాకుండా నియోజకవర్గ అభివృద్ధిమీద ధ్యాసపెట్టలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ,ప్రతిపేదవాడికి ప్రభుత్వపథకాలు అందేవిదంగా సీఎం రేవంత్ రెడ్డి ,ఇతర మంత్రులు కృషిచేస్తున్నారన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బత్తిని గణేష్,ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి ,మండల్ ఎస్సి సెల్ కన్వీనర్ మాంకాళి మల్లేశం ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పిల్లి బాబు ,మందపల్లి సంపత్ ,కోడెల నాగరాజు ,ఒగ్గు కిషన్ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు



**హుస్నాబాద్, జూలై 22 సాక్ష్యం న్యూస్,** పట్టణంలోని హనుమాన్ దేవాలయ హుండీని మంగళవారం సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అధ్యక్షతన లెక్కించారు. ఆలయం కు 26 వేల 950 రూపాయలు ఆదాయం సమకూరిందని తెలిపారు. నూకల కైలాసం కుమారులు మహేష్, హరీష్ లు ఉత్సవ విగ్రహం తోపాటు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తణుకు ఆంజనేయులు, కొత్తపల్లి అశోక్, తేరాల మారుతి, కొండూరి కిరణ్, దండి లక్ష్మి, బొలిశెట్టి సమ్మయ్య, అలవోజు రవి, కాయిత సంజీవరెడ్డి, ఆలయ పూజారి పందిల్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టు అధికారుల బేస్ లైన్ సర్వే





**చిన్న కోడూరు న్యూస్ : జూలై 22 సాక్ష్యం న్యూస్** పట్టు రైతుల అభివృద్ధి కోసం.. వారికి ఉపయోగకరంగా ఏం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో సెంట్రల్ సిల్క్ బోర్డ్ ఆదేశాలతో పట్టు అధికారులు బేస్ లైన్ సర్వే చేశారు. అందులో భాగంగా మంగళవారం చిన్నకోడూరు మండలంలోని చందలాపూర్, నారాయణరావుపేట మండలం గోపులాపూర్, జక్కాపూర్ గ్రామాల్లో సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్తలు వినోద్ కుమార్, రాఘవేంద్ర, పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి రేణు శర్మ లు పర్యటించి పట్టు రైతుల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేస్ లైన్ సర్వేకు సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాలు ఎంపిక అయినట్లు తెలిపారు. పట్టు రైతులు ఇంకా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలి.. ఆధునికతను ఎలా అందిపుచ్చుకోవాలి.. పట్టు సాగులో ఎలాంటి మెలకులు తీసుకోవాలి.. అనేదానిపై రైతులతో చర్చించారు. అధిక ఆదాయం ఉన్న ఈ సాగులోకి కొత్త రైతులను ఎలా ప్రోత్సహించాలి తదితర విషయాలపై మాట్లాడారు. అనంతరం పట్టు తోటల సాగు, షెడ్లలో పట్టుపురుగుల పెంపకం విధానాన్ని పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య, పిల్లి శ్రీనివాస్, బి నర్సింలు, ఎల్లయ్య, మహేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.



# టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలనం?

## సంచలన మార్పులకు సిద్ధమైన ఐసీసీ

## 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు

## డబ్ల్యూటీసీ 2027- 29 నుంచి అమలయ్యే అవకాశం

### ఈ ఏడాది చివరకల్లా పూర్తి స్థాయి నిర్ణయం

టెస్టు క్రికెట్ చరిత్రలో ఐసీసీ సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు నిర్వహించాలని యోచిస్తోంది. జై షా నేతృత్వంలో సింగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో ఐసీసీ టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టింది. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరినాటికి సిఫార్సులు చేయనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు డివిజన్-1లో ఉండే అవకాశం ఉంది. రాబోయే మూడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత విప్లవాత్మక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. టెస్టు క్రికెట్‌ను రెండు గ్రూపులుగా విభజించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా , సీఈఓ సంజోగ్ గుప్తా నేతృత్వంలో జరిగిన తొలి వార్షిక సర్వసభ్య సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీకి సిఫార్సులు సమర్పించనుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. అందులో ఒకదాంట్లో ఆరు, మరోదాంట్లో ఆరు లెక్కన రెండు డివిజన్లుగా విభజించి టెస్టు క్రికెట్ ఆడించనున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ప్రస్తుతం తొమ్మిది జట్లు మాత్రమే పాల్గొంటున్నాయి. డబ్ల్యూటీసీ 2027-29 సైకిల్ నుంచి రెండు గ్రూపులు ఆడనున్నాయి. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ నుంచి ఇటీవల ఐసీసీకి వచ్చిన సంజోగ్ గుప్తా ఈ వర్కింగ్ గ్రూప్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్బర్గ్ కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉండటం విశేషం. ఈ రెండు డివిజన్ల విషయం కూడా 2024 జనవరిలో మహిళల యాషెస్ సిరీస్ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మధ్య చర్చల్లో వచ్చిందే. ముఖ్యంగా ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మెట్‌కు ఎక్కువ ఆసక్తి చూపుతోంది. భారత్, ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్లతో మూడు సంవత్సరాలకు రెండు సార్లు ట్రై సిరీస్ ఆడించేలా కూడా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ ప్రకారం భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు డివిజన్ -1లో ఉండే అవకాశం ఉంది. డివిజన్ -2లో పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌తో పాటు ఐర్లాండ్, అఫ్ఘనిస్తాన్, జింబాబ్వే జట్లు డివిజన్ -2లో ఉండనున్నాయి. అయితే ఈ ప్రతిపాదన ముందుకు వెళ్లాలంటే 12 ఐసీసీ ఫుల్ మెంబర్స్‌లో 2/3వ వంతు మద్దతు కచ్చితంగా కావాలి. సింగపూర్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో రాబోయే మూడు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండే ఆతిథ్యం ఇవ్వనున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. రానున్న డబ్ల్యూటీసీ ఫైనల్ భారత్‌లో నిర్వహించాలని కోరినప్పటికీ అది నెరవేరలేదు. ఈ సమావేశంలోనే టీ20 ఛాంపియన్స్ లీగ్/ వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌పై కూడా చర్చలు జరిగినా ఇంకా పూర్తి స్థాయిలో అధికారిక ప్రతిపాదన రాలేదు.

## మాంచెస్టర్‌లో టెస్ట్‌లో బుమ్రా ఆడతాడా?

బుధవారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. అయితే కీలక ఆటగాళ్లు గాయపడటంతో టీమిండియా తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బుమ్రా ఆడతాడా లేదా? ఆకాశ్ దీప్ గాయం నుంచి కోలుకున్నాడా? తుది జట్టు ఎలా ఉండబోతుంది? అనే ప్రశ్నలు అభిమానులకు తలెత్తుతున్నాయి. అయితే మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు మాట్లాడిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ .. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఈ టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా



అన్న ప్రశ్నపై అటు టీమ్ మేనేజ్‌మెంట్ గానీ, కెప్టెన్, కోచ్ ఎవరూ స్పందించలేదు. కానీ మీడియాతో మాట్లాడుతూ సిరాజ్ తనకు తెలియకుండానే అప్‌డేట్ ఇచ్చేశాడు. బుమ్రా మాంచెస్టర్ టెస్టులో తప్పకుండా ఆడతాడని చెప్పుకొచ్చాడు. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టం చేశాడు. ఇదే సమయంలో గాయపడ్డ ఆకాశ్ దీప్ పూర్తిగా కోలుకున్నాడా? లేదా అన్న ప్రశ్నకు సైతం సిరాజ్ బదులిచ్చాడు. అతడు ఇప్పుడిప్పుడే మళ్లీ బౌలింగ్ చేస్తున్నాడని.. ఫిజియోలు పరీక్షించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. పిచ్, జట్టు అవసరాల దృష్ట్యా మాంచెస్టర్ టెస్ట్‌కు తుది జట్టు ఎంపిక ఉంటుందని సిరాజ్ అన్నాడు. కాగా నితీశ్ కుమార్ రెడ్డి గాయంతో దూరం కాగా.. అతడి ప్లేసులో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఆకాశ్ దీప్ ప్లేసులో అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ లెవెన్‌లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కరుణ్, సాయి సుదర్శన్‌లలో ఒకరు తుది జట్టులో ఉండనున్నారు. జులై 23న మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

నాలుగో టెస్ట్ కోసం భారత జట్టు ఇదే..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్‌దీప్ యాదవ్, అన్షుల్ కాంబోజ్.



## అఫ్రిది తన వంకర బుద్ధిని బయటపెట్టాడు

ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండవ సీజన్ జూలై 18న ప్రారంభమైంది. ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సిరీస్‌లో భారత్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జూలై 20న జరగాల్సింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దృష్టిలో ఉంచుకుని భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్ ఆడటానికి నిరాకరించారు. అంతేకాదు ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని డిసైడ్ అయ్యారు. దీంతో యాజమాన్యం భారత జట్టు ముందు తలవంచాల్సి వచ్చింది. చివరికి మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ రద్దుకు ప్రధాన కారణాల్లో ఒకటి పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది. కొంతకాలం క్రితం అఫ్రిది సోషల్ మీడియాలో భారత్ పై విషం కక్కాడు. ఈ ఛాంపియన్ జట్టులో ఆఫ్రిది కూడా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ రద్దైన తర్వాత మరోసారి స్పందించారు ఆఫ్రిది. భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ గురించి షాహిద్ విషం కక్కాడు. ఈ మ్యాచ్ రద్దుతో భారత జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కూడా నిరాశ చెందారని, జట్టులోని ఒక ఆటగాడి కారణంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారంటూ ఆరోపణలు చేశారు. విలేకరుల సమావేశంలో భారత జట్టు కూడా ఈ మ్యాచ్ ఆడలేకపోవడం పట్ల నిరాశ చెందిందని.. దీనికి భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కారణమంటూ ఆఫ్రిది వ్యాఖ్యలు చేశారు. ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తాను పాల్గొనబోనని శిఖర్ జూలై 11న బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. షాహిద్ అఫ్రిది ధావన్‌ను కుళ్ళిన గుడ్డు అంటూ పిలిచాడు. అతను టీం ఇండియా ఆటగాళ్లను చెడగొట్టాడని కూడా ఆఫ్రిది ఆరోపించాడు. “క్రీడలు దేశాలను దగ్గర చేస్తాయి. మీరు క్రీడలలోకి రాజకీయాలను తీసుకువస్తే, మీరు ఎలా ముందుకు వెళతారు” అంటూ ప్రశ్నించారు. సంభాషణ లేకుండా ఏదీ సరైనది కాదని, విషయాలను సరిదిద్దడానికి ఇటువంటి మ్యాచ్‌లు నిర్వహిస్తాయని అన్నారు. కానీ ప్రతి అంశాన్ని పాడు చేసే విధంగా మాట్లాడకూడదు. ఇంతటితో ఆఫ్రిది ఊరుకోలేదు.. అగ్నికి ఆజ్యం పోస్తూ ధావన్ తన దేశానికి ఇబ్బంది కలిగించే వ్యక్తి అంటూ సంచలన ఆరోపణలు చేశాడు. భారత జట్టు ఆడాల్సిన అవసరం లేకపోతే వారు ఇక్కడికి ఎందుకు వచ్చారు. వారు ఇంట్లోనే ఉండి ఉండాలి కదా అంటూ ప్రశ్నించారు. చివరగా అఫ్రిది మాట్లాడుతూ.. దాదాపు అందరు భారత ఆటగాళ్లు మ్యాచ్ కు ముందు శిక్షణ పొందారని అన్నారు. కేవలం ఒకే ఒక్క ఆటగాడి కారణంగానే వారు మ్యాచ్ నుంచి వైదొలిగారని నేను భావిస్తున్నాను. దీనిపై భారత జట్టు కూడా చాలా కోపంగా ఉంది. వారందరూ ఇక్కడ ఆడటానికి వచ్చారు. మీరు దేశానికి మంచి రాయబారిగా ఉండాలని.. ఇబ్బందికి కారణం కాకూడదని నేను మీకు చెప్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు అఫ్రిది.

## గాయాలతో కీలక ప్లేయర్లు దూరం!

**ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ లకు గాయాలు**

**ఫిట్ నెస్ సాధించని రిషబ్ పంత్**

**దారుణంగా విఫలమవుతున్న కరుణ్ నాయర్**

**భారత్ కనీసం డ్రా చేసుకోవడం కష్టమే!!**

**మాంచెస్టర్ లో నేటినుండి నాలుగో టెస్టు**

భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో 2 ఆతిథ్య ఇంగ్లాండ్ నెగగ్గా, భారత్ ఒక మ్యాచ్ లో విజయం సాధించింది. ఇప్పుడు రెండు జట్లు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో తలపడనున్నాయి. అయితే రికార్డులు భారత్ కు అంత సానుకూలంగా లేవు. భారత జట్టు ఇప్పటివరకూ మైదానంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా నెగ్గలేదు. ఇటీవల రెండో టెస్టులోనే అదే మాట వినిపించింది. కానీ యువ ఆటగాళ్లతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. నాలుగో టెస్టు జరగనున్న మాంచెస్టర్ లోనూ అదే సీన్ రిపీట్ చేయాలని టీమిండియా భావిస్తోంది. లేకపోతే నాలుగో టెస్ట్ ఓడితే భారత్ సిరీస్ చేజారిపోతుంది.

ఓవైపు తర్వాత టెస్టులో విజయాల గురించి కంటే ఎవరు గాయపడ్డారు, ఎవరు అందుబాటులో ఉంటారు అనేది హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే గాయంతో ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ ఈ టెస్టుకు అందుబాటులో ఉండరు. రిషబ్



పంత్ విషయానికొస్తే ఫిట్ నెస్ లేదు.

భారత్ లో అరుదైన ఆటగాడిగా ఉన్న ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ దారుణంగా విఫలమవుతున్నాడు. ఇలా ఆడితే జట్టు విజయాలు కాదు కదా, కనీసం డ్రా చేసుకోవడం కష్టమే.నాల్గవ టెస్ట్‌లో రిషబ్ పంత్ ఆడటం కష్టమని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతడు ఫిట్ నెస్ సమస్యతో బాధ పడుతున్నాడు. ఒకవేళ మాంచెస్టర్ టెస్టులో పంత్ బరిలోకి దిగితే కేవలం బ్యాటర్‌గా ఆడనున్నాడు. ధ్రువ్ జురెల్ కీపింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ ఓపెనింగ్ చేస్తూ జట్టుకు మంచి స్కోర్లు అందిస్తున్నారు. ఆ తర్వాత నెం.3లో కొత్త కుర్రాడు సాయి సుదర్శన్‌కు అవకాశం దొరుకుతుంది. అయితే, రిషబ్ పంత్ ప్లేయింగ్ ఎలెవన్ లో కాకపోతే వీరిలో ఒకరికి జట్టులో చోటు దక్కుతుంది. మాంచెస్టర్ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లలో ఎవరికి ఛాన్స్ అనేది ప్రశ్నగా మారింది. వాస్తవానికి, పిచ్ మీద గడ్డి ఉంది. అంటే ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు పిచ్ నుంచి సహకారం దొరుకుతుంది. కానీ సుందర్ మూడవ టెస్ట్‌లో బాగా రాణించాడు. దీనిని మనం విస్మరించలేము. కనుక సుందర్ ప్లేయింగ్ లెవన్ లో చోటు దక్కించుకుంటే శార్దూల్ కు మరోసారి నిరాశే.ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ఓ మ్యాచ్ ఇన్నింగ్స్ లో 10కి 10 వికెట్లు తీసిన ఘనత అన్షుల్ కంబోజ్ సొంతం. ఇంగ్లాండ్ లో ఆటగాళ్ల గాయాలు, ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ యువ ఫాస్ట్ బౌలర్‌కు అరంగేట్రం చేసే అవకాశం దొరుకుతుందని మాజీ క్రికెటర్లు సైతం భావిస్తున్నారు. ఆకాష్ దీప్ మ్యాచ్ ఫిట్‌గా లేకపోతేనే కంబోజ్ ప్లేయింగ్ లెవన్ లో భాగమవుతాడు. ఆకాష్‌దీప్ పూర్తిగా ఫిట్‌గా ఉంటే, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం వాయిదా పడుతుంది.

**నాల్గవ టెస్ట్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ అంచనా:**

యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), జడేజా, శార్దూల్ ఠాకూర్/ వాషింగ్టన్ సుందర్, సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా , అన్షుల్ కంబోజ్/ ఆకాష్‌దీప్.

## భారత్ మమ్మల్ని చూసి భయపడుతోంది

### హ్యారీ బ్రూక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎప్పటిలాగే భారత ఆటగాళ్లను రెచ్చగొట్టే విధంగా టెస్ట్ మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే మాట్లాడటం భారత అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడే ఆటగాడిగా పేరున్న హ్యారీ బ్రూక్.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ‘ఇండియా మమ్మల్ని చూసి భయపడుతుంది’ అని అన్నాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ఈ వ్యాఖ్యలు భారత్ అభిమానుల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి. ఈ విషయంపై హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. “ఇకపై మేము మంచి పిల్లల్లా మైదానంలో ప్రవర్తించం. క్రికెట్ గౌరవాన్ని కాపాడాలని మేము ప్రయత్నించాం. కానీ భారత ఆటగాళ్లు మా జట్టు ఆటగాళ్లను టార్గెట్ చేసి దాడి చేశారు. దాన్ని మేము డ్రెస్సింగ్ రూమ్ నుంచి చూశాం. దీని తర్వాత మరుసటి రోజు మేము ఏమి చేయాలో నిర్ణయించుకున్నాం. చివరి ఇన్నింగ్స్‌లో భారత్ వైపు దూసుకుపోవాలని నిర్ణయించుకున్నాం. మా ప్రవర్తన కారణంగా భారత జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. అది తక్కువ స్కోరైనప్పటికీ, పిచ్ బ్యాటింగ్ చేయడానికి కష్టంగా ఉంది. దీని వల్ల భారత ఆటగాళ్లు నిలబడలేక తమ వికెట్లు కోల్పోయారు. దీని ద్వారా మేము గెలిచాం. ఈ సిరీస్‌లో మేము ఆడే అన్ని మ్యాచ్‌లు చివరి రోజు, చివరి గంట వరకు వెళ్తున్నాయి. చాలా మంది మమ్మల్ని ఈ సిరీస్ చాలా అద్భుతంగా ఉందని అభినందిస్తున్నారు.” అని హ్యారీ బ్రూక్ పేర్కొన్నారు. “నాతో మాట్లాడిన చాలా మంది వారు చూసిన వాటిలో లార్డ్స్ మ్యాచ్ అత్యుత్తమమైనది అని చెప్పారు. కాబట్టి మిగిలిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం మేము చాలా ఎదురుచూస్తున్నాం. క్రికెట్‌లో ఎప్పుడూ మైదానంలో 11 మంది ఆటగాళ్లకు, ఇద్దరు ఆటగాళ్లకు మధ్యే పోరాటం. ఇలాగే క్రికెట్ పెరిగింది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా మాకు చాలా పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి కారణం మమ్మల్ని చూసి వారు భయపడటమే. మేము చాలా పెద్ద లక్ష్యాన్ని చేరుకోగలమని వారు భావించారు. ఇది మాకు అనుకూలంగా మారింది. దీని ద్వారా మా ఆత్మవిశ్వాసం పెరిగింది” అని హ్యారీ బ్రూక్ చెప్పాడు.

## మూడో పేసర్ గా టీమిండియాలోకి అరంగేట్రం..!!

భారత వర్ధమాన ఏస్ పేసర్ అన్షుల్ కాంభోజ్ లక్కు తలుపు తట్టినట్లుగానే ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈనెల 23 నుంచి ఇంగ్లాండ్ తో ప్రారంభమయ్యే నాలుగో టెస్టులో తను టెస్టు అరంగేట్రం చేయడం ఖాయంగా కనపడుతోంది. ఆ మ్యాచ్ ఆడితే, టీమిండియా తరపున తన తొలి మ్యాచ్ కానుంది. సడెన్ గా ముగ్గురు పేసర్లు గాయపడటంతో అన్షుల్ కు టీమిండియాలోకి ఎంట్రీ సులభమైంది. తొలుత అర్షదీప్ సింగ్ నెట్ లో గాయపడటంతో నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఆకాశ్ దీప్ తొడ కండరాల గాయంతో అసౌకర్యంగా ఉండటంతో అతను మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు లో జరిగే



నాలుగో టెస్టులో ఆడటం డౌట్ గా మారింది. మూడో టెస్టులో కీలక మూడు వికెట్లు పడగొట్టిన పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి.. గాయంతో మొత్తానికి సిరీస్ కు దూరం కావడం కూడా అన్షుల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసింది. శనివారమే జట్టుతో చేరిన అన్షుల్.. ఆదివారం మాంచెస్టర్ ఫుట్ బాల్ టీమ్ తో ఆడిన భారత జట్టులో సభ్యునిగా ఉన్నాడు. ఇక సోమవారం జరిగిన ట్రైనింగ్ సెషన్లో తీవ్రంగా కసరత్తు చేశాడు. ముఖ్యంగా కొత్తబంతితో ముమ్మరంగా సాధన చేసి, సరైన లైన్ అండ్ లెంగ్త్ లో బౌలింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లతోపాటు పేసర్లు జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ లతో ముచ్చటించాడు. అలాగే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్ కు బౌలింగ్ కూడా చేస్తూ, చాలా బిజీగా కనిపించాడు. దీంతో తను నాలుగో టెస్టులో ఆడటం ఖాయంగా మారిందని చెప్పవచ్చు.తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆకాశ్ దీప్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాల్గొన్నాడు. ఆ తర్వాత కాసేపు బౌలింగ్ చేస్తూ కనిపించాడు. కాసేపు బౌలింగ్ చేసినప్పటికీ, అతను కాస్త అసౌకర్యంగా కనిపించాడు. అలాగే ప్రసిధ్ అప్పుడప్పుడు ప్రాక్టీస్ చేసినప్పటికీ, తను జట్టు ప్రణాళికల్లో ఉన్నట్లు కనిపించలేదు. దీంతో నాలుగో టెస్టుకు వీరిద్దరూ దూరమవడం ఖాయంగా కనిపిస్తోంది. భారత బౌలింగ్ దళాన్ని పరిశీలించినట్లయితే జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ కచ్చితంగా ఆడనున్నారు. వీరికి తోడుగా అన్షుల్ అరంగేట్రం ఖాయంగా కనిపిస్తోంది. అయితే పిచ్ స్వభావాన్ని పట్టి, కుల్దీప్ యాదవ్ ను తీసుకునే అవకాశముంది. మరోవైపు నాలుగో పేసర్ కావాలనుకుంటే వాషింగ్టన్ సుందర్ ను తప్పించి, అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది.




# హరిహరవీరమల్లు బుకింగ్స్ ఓపెన్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఏపీలో టికెట్ బుకింగ్స్ మొదలవ్వగా.. తాజాగా తెలంగాణలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా టికెట్లు అందుబాటులో ఉన్నాయి. బుక్‌మైషోలో కూడా బుకింగ్స్ ఓపెన్ అవుతాయని చిత్రయూనిట్ తెలిపింది.

# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

**టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది.**

చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.



# హరిహరవీరమల్లు హీరోలు ఆ ఇద్దరే

## మనసు విప్పిన దర్శకుడు క్రిష్

ఇద్దరు లెజెండ్స్ వల్లే 'హరి హర వీరమల్లు' సాధ్యమైందని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నార . ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన స్థానంలో జ్యోతికృష్ణ దీన్ని పూర్తి చేశారు. తాజాగా దీనిపై క్రిష్ మౌనం వీడారు. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ వీరమల్లు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. నిశ్శబ్దంగా కాకుండా ఓ గొప్ప ఆశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకురానున్నాడు. ఈ చిత్రం ఇద్దరి లెజెండ్స్ వల్లే సాధ్యమైంది. వారు సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. వారిలో ఒకరు పవన్ కళ్యాణ్..మరొకరు నిర్మాత ఎఎం రత్నం అని అన్నారు. అసాధారణ శక్తికి రూపం వస్తే అది పవన్ అవుతుంది. ఆయన నిత్యం రగిలే అగ్నికణం. ఎందరికో ఆదర్శం. 'హరి హర వీరమల్లు'కు ప్రాణం పోసింది ఆయనే. ఆయన ఈ చిత్రానికి వెన్నెముక వంటి వారు.ఇక మరో వ్యక్తి నిర్మాత ఏఎం రత్నం.. భారతీయ సినీ రంగంలో తనకంటూ గొప్ప అనుభవాలను పోగేసుకున్న శిల్పి. ఎంతో విశ్వాసంతో దీన్ని నిర్మించారు. ఇలాంటి సామర్థం, పట్టుదల చాలా అరుదుగా ఉంటాయి. ఆయన అచంచలమైన నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. నాకెంతో ఉత్సాహాన్నిచ్చిన ప్రాజెక్టులలో ఈ సినిమా ఒకటి. ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చింది. దర్శకుడిగా మాత్రమే కాకుండా.. ఈ సినిమా కథను రూపొందించడంలోనూ ఎన్నో విషయాలు తెలుసుకున్నాను అని క్రిష్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.



# సన్ ఆఫ్ సర్దార్ 2.. ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద




రామ సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు– –ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదటగా జూలై 25న విడుదల చేయబోతున్నట్లు– ప్రకటించిన చిత్రబృందం అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు– ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలలర్‌ను పంచుకుంది.

# కోపాన్ని వదిలేయమన్న రజనీ: మోహన్ బాబు

రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉ ంది. నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది.



50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.

# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్



'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు– సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ– జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ– ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ–వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రామాయణ సినీ పరిశ్రమను మలుపు తిప్పతుంది

## దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసం






బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న 'రామాయణ' ఇండస్ట్రీని ఒక మలుపు తిప్పుతుందని దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసంగా ఉన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'మహావతార్: నరసింహ' జులై 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మైథలాజికల్ సినిమాల గురించి మాట్లాడారు. ఆదిపురుష్' వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. దీన్ని నేను ఇప్పుడు మళ్లీ వివరించలేను. అయితే దానినుంచి ఇండస్ట్రీ ఎన్నో పాఠాలు నేర్చుకుంది. అదే ముగింపు కాదు. ఇలాంటి గొప్ప కథలను ఎన్నిసార్లు రూపొందించినా ప్రేక్షకులు ఆసక్తిగానే చూస్తారు. ఇప్పుడు ఇదే కథపై బాలీవుడ్‌లో రామాయణ వస్తుంది. అందరి ఆశలు ఈ చిత్రం పైనే ఉన్నాయి. అది ఇండస్ట్రీలో చరిత్ర సృష్టిస్తుందనే నమ్మకం నాకు ఉంది. సినిమాకు బడ్జెట్ మాత్రమే ప్రామాణికం కాదు. కథను ఎలా చూపిస్తామనేది ముఖ్యం. 'మహావతార్: నరసింహ' ముఖ్య ఉద్దేశం అదే. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచుతుంది. పురాణాల ఆధారంగా తెరకెక్కించే కథలకు త్వరలోనే డిమాండ్ ఏర్పడనుంది' అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఏడు సినిమాలను అందించనున్న విషయం తెలిసిందే. విష్ణుమూర్తి పది అవతారాలపై సినిమాలను నిర్మించనుంది. దీనిలో భాగంగానే రానున్న మొదటి చిత్రమే 'మహావతార్: నరసింహ'. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756